


నేటి దినపత్రిక

# సూర్య

ఉత్తరాంధ్ర

మంగళవారం 1-4-2025


పేజీలు :14

విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం శ్రీకాకుళం


రూ.347 కోట్లతో అనకాపల్లి- అచ్యుతాపురం

## రహదారి విస్తరణ

- 14 కిలోమీటర్ల పనులకు మంత్రి లోకేష్ శ్రీకారం
- పారిశ్రామిక సముదాయాలకు కనెక్టివిటీ పెంచడంలో కీలకపాత్ర
- రెండేళ్లలో పూర్తిచేసే విధంగా ప్రణాళికలు
- యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు రహదారి విస్తరణ పనులు



2వ పేజీలో

దబ్బగడ్డ, చెముడు గ్రామాల్లో

## గుట్టుగా ఒరిస్సా మద్యం అమ్మకాలు



- ఇంటి గుట్టు చేరవేస్తున్న ఎక్సైజ్ సిబ్బంది.?
- ముందు సమాచారం.. తర్వాత దాడులు
- ముందస్తు సమాచారంతో తప్పించుకుంటున్న అక్రమ మద్యం వ్యాపారులు
- కొంతమంది ఎక్సైజ్ సిబ్బంది అవినీతి కారణంగా నిజాయితీ అధికారులకు మచ్చ
- విలేకర్ల ముసుగులో అక్రమ మద్యం వ్యాపారాలు
- గతంలో పట్టుబడినా నిర్భయంగా సాగిస్తున్న అక్రమ మద్యం వ్యాపారం

(మక్కువ, మర్చి 31, మేజర్ న్యూస్)

పార్వతీపురం మన్యం జిల్లా , మక్కువ మండలంలో దబ్బగడ్డ , చెముడు గ్రామాల్లో ఒడిస్సా మద్యం గుర్తుచప్పుడు కాకుండా విక్రయాలు సాగిస్తున్నట్టు సమాచారం. ఈ గ్రామాల్లో విలేకరుల పేరు చెప్పుకుంటూ కొంతమంది వ్యక్తులు అనధికారికంగా నిర్వహించిన వేలం పాటల పేరుతో ఆయా గ్రామాల్లో అనధికారిక మద్యం వ్యాపారాలు బహిరంగంగా కొనసాగిస్తున్నారు. ఇందులో భాగంగా దబ్బగడ్డ గ్రామానికి సమీపంలో ఒరిస్సా సరిహద్దు ఉండడంతో అక్కడ నుండి అక్రమ మార్గంలో మద్యాన్ని గుట్టు చప్పుడు కాకుండా దిగుమతి చేసుకొని ఆయా గ్రామాల్లో రహస్యంగా విక్రయిస్తున్నట్టు సమాచారం. అక్రమ మద్యం వ్యాపారం సాగిస్తున్న సదరు వ్యక్తులకు , ఎక్సైజ్ శాఖలో పనిచేస్తున్న కొంతమంది సిబ్బందితో అక్రమ లింకులు కలిగి ఉన్నారన్నది బహిరంగ విమర్శ . ఎవరైనా వారి అక్రమ మద్యం అమ్మకాలపై ఎక్సైజ్ శాఖ అధికారులకు సమాచారం అందిస్తే , ఎక్సైజ్ శాఖతో వారికున్న అక్రమ లింకులు కారణంగా దాడి జరుగుతున్న సమాచారాన్ని ముందస్తుగా అక్రమ మద్యం వ్యాపారులకు చేరవేస్తున్నారట. ఈ కారణంగానే అక్రమ మద్యం వ్యాపారులు (తరువాయి 2వ పేజీలో)



- 10నెలల్లోనే రాష్ట్రానికి రూ.8లక్షల కోట్ల పెట్టుబడులు
- ఎపి ఆర్థికాభివృద్ధిలో విశాఖ నగరం గుండెకాయ లాంటిది
- విశాఖ నగరాన్ని ఎకనమిక్ పవర్ హౌస్ గా తీర్చిదిద్దుతాం
- దేశంలో 5వ అతిపెద్ద ఆర్థికనగరంగా విశాఖ మహానగరం తాజ్
- వరుణ్ బే శాండ్స్ హోటల్‌కు మంత్రి లోకేష్ శంకుస్థాపన

## బ్రాండ్ విశాఖ కూడా తిరిగొచ్చింది!

విశాఖపట్నం
ప్రయత్నం ప్రతినిధి

విశాఖపట్నం: బ్రాండ్ "బాబు" తిరిగి వచ్చాడు దాంతోపాటు బ్రాండ్ వైజాగ్ తిరిగొచ్చింది... ఒక ప్రభుత్వంగా బ్రాండ్ వైజాగ్‌ను పునరుద్ధరించాలని మేము నిశ్చయించుకున్నాం. గత 10నెలల చంద్రబాబునాయుడు గారి నేతృత్వంలోని ప్రజాప్రభుత్వంలో పరిశ్రమ దారుల్లో విశ్వాసాన్ని పెంపొందించి, రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టగలిగాం, వ్యాపార అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించి, రాష్ట్రానికి పెద్దఎత్తున కంపెనీలను రప్పించగలిగామని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. విశాఖ బీచ్ రోడ్డులో తాజ్ వరుణ్ గ్రూప్ ఆధ్వర్యాన వరణ్ బే శాండ్స్ పేరిట నూతనంగా నిర్మించతలపెట్టిన కొత్త అత్యాధునిక హెూటల్, ఆఫీస్ టవర్ కు మంత్రి లోకేష్ తల్లి భువనేశ్వరితో కలిసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... వైజాగ్ ఎల్లప్పుడూ మా హృదయానికి (తరువాయి 2వ పేజీలో)

## నీటి నాణ్యత ప్రమాణాల పరీక్షలను ఎప్పటికప్పుడు చేపట్టాలి




పార్వతీపురం కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

6వ పేజీలో


స్వచ్ఛంద ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు





గత 35 సం॥లుగా విధి నిర్వహణలో అంకితభావంతో విశిష్ట సేవలందించి, అందరి గౌరవ మన్ననలు పొంది, మాకు ఉజ్వల భవిష్యత్తు ప్రసాదించిన మీరు తేది 31-03-2025 న స్వచ్ఛంద ఉద్యోగ విరమణ చేసిన సందర్భంలో మీకు మా హృదయపూర్వక శుభాకాంక్షలు. మీరు సంపూర్ణ ఆయురారోగ్య, ఐశ్వర్య, సుఖసంతోషాలతో, ఆనందంగా ఉండాలని కోరుకుంటూ...

శ్రీ S.V.A. శ్రీనివాస బాబు - శ్రీమతి సుమిత్ర
E.No.109816 Sr. Manager (Utilities)
Joining: 15-05-1990 Retirement: 31-03-2025
VISAKHAPATNAM STEEL PLANT

కుమార్తెలు - అల్లుళ్ళు:
సుష్మ - రోహిత్
యామిని శ్రీ - తేజసాయి

అక్కలు - బావలు:
ఉమ - వెంకటరావు
రాధ - అప్పలరాజు

తమ్ముడు ఫ్యామిలీ: భాను - లక్ష్మి, ఆనంద్ - బేబి, నిఖిత

మేనల్లుళ్ళు: రాజేష్, వరుణ్, కిరణ్, సురేంద్ర, మేనకోడలు: ప్రసన్న

(మొదటి పేజీ తరువాయి)

# గుట్టుగా ఓరిస్సా మద్యం అమ్మకాలు

దాడులకు దొరక్కుండా తప్పించుకుంటున్నారన్న ఆరోపణలు లేకపోలేదు. మామ్మూళ్లలకు కక్కుర్తి పడిన కొంతమంది ఎక్సైజ్ సిబ్బంది కారణంగా ఆ శాఖలో నిజాయితీ అధికారులకు మాయని మచ్చ తెచ్చిపెడుతున్నారు. గతంలో మద్యం వ్యాపారాలు చేసి , ఇప్పుడు కూడా అదే మార్గంలో కొనసాగుతున్న వ్యక్తులు , అప్పట్లో ఎక్సైజ్ సిబ్బందితో ఉన్న లోపాకారి ఒప్పందాలు ,అక్రమ లింకులు ఇంకా కొనసాగిస్తున్నారని విమర్శలు గుప్పుమంటున్నాయి. ఇందుకు ఉదాహరణంగా ఇటీవల మక్కువ మండలంలో దబ్బగడ్డ , చెముడు గ్రామాల్లో జరిగిన ఎక్సైజ్ దాడులని చెప్పవచ్చును . ఇటీవల మండలంలో దబ్బగడ్డ గ్రామంలో ఎక్సైజ్ అధికారులు దాడి నిర్వహించి , అక్రమ మద్యం విక్రయాలు సాగిస్తున్న ఇద్దరు వ్యాపారులను పట్టుకొని కేసు నమోదు చేశారు. ఇందుకు ఎక్సైజ్ అధికారులను అభినందించక తప్పదు. అయితే ఆ గ్రామములో దాడి చేస్తున్న విషయం గతంలో అక్రమ మద్యం వ్యాపారంలో ఆరితేరిన విలేకరిగా చెప్పుకుంటున్న ఒక వ్యక్తికి ముందస్తు సమాచారం అందిపోయిందట.? అయినప్పటికీ సదరు వ్యక్తి ఆ సమయానికి ఆ గ్రామములో జరిగిన అక్రమ అనాదికారిక మద్యం వేలం పాటలలో అప్పటికి వాటాకుదలేదట. ఈ కారణం చేతనే తమ స్వగ్రామంలో ఎక్సైజ్ దాడి గురించి ముందస్తు సమాచారం ఉన్నప్పటికీ సహచర వ్యాపారులకు చేరవేయలేదన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ కారణంగానే ఇటీవల దబ్బగడ్డ గ్రామంలో ఇద్దరు వ్యాపారులు పట్టు పడడానికి కారణమని గుసగుసలు వినిపిస్తున్నాయి. తదుపరి పరిణామాలు దృశ్య సదరు విలేకరి కూడా గ్రామములో జరిగిన అక్రమ మద్యం వేలం పాటలో మరల భాగస్వాములు అయినట్టు తెలిసింది. ఈయన గత కొన్నేళ్ల అక్రమ మద్యం వ్యాపారం కొన సాగిస్తుండటంతో , ఎక్సైజ్ శాఖలో పనిచేస్తున్న కొంతమందితో అక్రమ లింకులు కలిగి ఉండటంతో మక్కువ మండలంలోకి ఎక్సైజ్ శాఖ అధికారులు అడుగుపెట్టేసరికే , సదరు వ్యక్తికి ముందస్తు సమాచారం ఎక్సైజ్ లో ఇంటి దొంగలు చేరవేస్తున్నట్టు బలంగా ఆరోపణలు ఉన్నాయి. ఒకవేళ వీలు చిక్కక అధిక మద్యం సీసాలతో దొరికిపోయినా , ఒకటి రెండు సీసాలతో పట్టుబడినట్లు కేసు తూతూ మంత్రంగా నమోదు నమోదు చేస్తున్నట్టు ఆరోపణలు ఉన్నాయి. ఫోర్త్ ఎస్టేట్ గా పిలవబడుతున్న పత్రికలను అడ్డుపెట్టుకొని ఈ విధమైన సమాజ వ్యతిరేక పనులు చేయడంతో పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు. ఫోర్త్ ఎస్టేట్ ఇటు వంటి వ్యక్తులు కారణంగా అక్రమ మద్యం సీసాల మధ్య సిగ్గుతో తలదించుకోవడం సిగ్గుచేటు. కూతవేటు దూరంలో ఇంత జరుగుతున్న పోలీసులు కన్నేత్తి చూడకపోవడం విశేషం. ఈ అక్రమ మద్యం వ్యాపారులు పోలీసులకు సైతం చాలెంజ్ విసురుతున్నారు.

**చెముడు గ్రామంలో చిచ్చుపెట్టిన ఎక్సైజ్ దాడీ :-**

మండలంలో దబ్బగడ్డ గ్రామంలో గల అక్రమ మద్యం మూలాలు , మక్కువ మండలం చెముడు గ్రామానికి కూడా విస్తరించాయి. దబ్బగడ్డ గ్రామ అక్రమ మద్యం వ్యాపారం సాగిస్తున్న వ్యక్తికి శిష్యుడుగా చెప్పబడుతున్న వ్యక్తి చెముడు గ్రామంలో అక్రమ మద్యం వ్యాపారాన్ని నిర్భయంగా , నిర్భీతిగా సాగించడం అందర్నీ విస్మయానికి గురిచేస్తుంది. ఈయన కూడా ఆ గ్రామంలో జరిగిన అనాధికారిక అక్రమ మద్యం వేలం పాటను సొంతం చేసుకోవడం విశేషం. ఇందులో భాగంగా గత ఏడాది నవంబర్లో ఈయనపై జరిగిన ఎక్సైజ్ దాడుల్లో పట్టుబడ్డాడు. తదుపరి ఫిబ్రవరి నాలుగవ తారీకున జరిగిన ఎక్సైజ్ దాడిలో తమ గురువర్యులకు అందిన ముందస్తు సమాచారం మేరకు తమ వద్ద కలిగి ఉన్న భారీ మద్యాన్ని దారిమళ్లించినట్టు బోగట్టా..! తదుపరి కొంతమంది సమాచారం మేరకు ఇటీవల ఎక్సైజ్ టాక్స్ ఫోర్సు అధికారులు దాడి చేసినప్పటికీ , అప్పటికే ఎక్సైజ్ శాఖలో కొంత మందితో కలిగి ఉన్న అక్రమ లింకులు కారణంగా ముందస్తు సమాచారం మేరకు తప్పించుకున్నట్టు సమాచారం. అయితే దాడికి వచ్చిన ఎక్సైజ్ బృంద సభ్యులు కొసమెరుపుగా.. మీ.. గ్రామస్తుల సమాచారం మేరకే దాడులు చేససామే తప్పా..! మాకు అంత దృష్టి లేదని చెముడు గ్రామస్తులతో పుసుక్కున చెప్పినట్టు బోగట్టా.! ఎక్సైజ్ అధికారుల గుట్టు రట్టు చేయడంతో ఆ గ్రామములో రచ్చ.. రచ్చ మొదలైందట. చివరికి సదరు వ్యక్తి అక్రమ మద్యం వ్యవహారంపై ఎక్సైజ్ అధికారులకు ఎవరు చేరవేశారన్న విషయమై.. ఆ గ్రామ రామ మందిరం వద్ద వ్యక్తిగత ప్రమాణాల వరకు దారితీసిందంటే..? ఎక్సైజ్ శాఖలో దాగివున్న ఇంటి దొంగలు ఎవరన్నది.. ఆ శాఖ అధికారులే తేల్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది..? ఏది ఏమైనా.. దబ్బగడ్డ , చెముడు గ్రామాల్లో మన అక్రమ మద్యంతో పాటు, ఒడిస్సా మద్యం కూడా కుట్టి చప్పుడు కాకుండా అమ్మకాల సాగిస్తున్నట్టు విశ్వాసనీయ వర్గాల భోగట్టా.?

# బ్రాండ్ విశాఖ కూడా తిరిగొచ్చింది!

దగ్గరగా ఉంటుంది. ఈ నగరం కేవలం ఒక అందమైన తీరప్రాంతం మాత్రమే కాదు, తెలుగుదేశం పార్టీకి కంచుకోటలాంటిది. దశాబ్ధాలుగా వైజాగ్ మాకు అండగా నిలిచింది. ప్రపంచస్థాయి పెట్టుబడి గమ్యస్థా నంగా విశాఖను అభివృద్ధి చేసేందుకు మేము కట్టుబడి ఉన్నాం. నేటి ఈ కార్యక్రమం మా దార్శనికతకు నిదర్శనం. తాజ్ వరుణ్ గ్రూప్ అధినేతలు, గౌరవనీయ పరిశ్రమ ప్రముఖులు, ప్రభుత్వ అధికారులు, ఈరోజు ఇక్కడకు వచ్చిన విశిష్ట అతిథులం దరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు. గత పాలకులు విధ్వం సక విధానాలతో ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక, వ్యాపార వాతావర ణానికి అపారమైన నష్టాన్ని కలిగిం చారు. అప్పటి ప్రభుత్వ అస్తవ్యస్త విధానాలతో ఎంతోమంది పెట్టుబడ ిదారులు పొరుగురాష్ట్రాలకు తరలి వెళ్లారు. ప్రధాన ప్రాజెక్టులన్నీ నిలిచి పోయాయి. గత ప్రభుత్వ తిరోగమన విధానాలు ఆర్థిక స్తబ్దతకు దారితీ శాయి. ఫలితంగా రాష్ట్రంలో గణనీ యమైన పెట్టుబడులు పెట్టాలని ప్లాన్ చేసిన లులు వంటి కంపెనీలు వెనక్కి వెళ్లిపోయాయి.

**విశాఖలో ఐటి ద్వారా 5లక్షల ఉద్యోగాలు**

అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లో సైతం విశాఖ ప్రజలు మాకు అండగా నిలిచారు, 2019లో రాష్ట్రమంతటా ఎదురుగాలి వీచినా విశాఖలో మమ్మల్ని ఆదరించారు. చంద్రబాబునాయుడు గారిని 53రోజులు జైలులో నిర్బంధిచినపుడు పెద్దఎత్తున ఆందోళనలు చేపట్టారు. ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ అన్నది మా నినాదం. వరుణ్ గ్రూప్ నిర్మిస్తున్న ఐకానిక్ టవర్స్ కేవలం విశాఖకే ఐకానిక్ కాదు, యావత్ భారతదేశానికి ఐకానిక్ గా నిలవబోతోంది. గత అయిదేళ్లలో రాష్ట్రంలోని పారిశ్రామి కవేత్తలతో పాటు విశాఖప్రజలు ఎంతో ఇబ్బందిపడ్డారు. తమ అధినేత చంద్రబా బునాయుడు రామతీర్థం వెళ్తుంటే డంపర్లు, టిప్పర్లు అడ్డ ెట్టారు. ఎయిర్ ఇండియా నుంచి త్వరలో రాష్ట్రానికి శుభవార్త రాబో తోంది. భారతదేశ 3 ట్రిలి యన్ డాలర్ల ఎకానమీలో విశాఖ రీజియన్ కీలకపాత్ర వహిం చబోతోంది. విశాఖను ఐటి హబ్ గా అభివృ ద్ధిచేసి, రాబోయే అయిదేళ్లలో యు వతకు 5లక్షల ఉద్యోగాలు కల్పి స్తాం. అన్నింటికంటే ముఖ్యమైన ఇన్ ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధికి ప్రాధాన్యత నిస్తున్నాం. రాష్ట్రంలో టూరిజం అభివృద్ధికి ముఖ్య మంత్రి చంద్రబాబు, టూరిజం మంత్రి దుర్గేష్ ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు. రాష్ట్రం లో రాబోయే 5ఏళ్లలో 50వేల హోటల్ రూమ్ లు అందుబాటులో ఉండేలా ప్రణాళి కలు రూపొందిస్తున్నారు. విశాఖ నగరంలో అత్యాధునిక సౌకర్యాలతో వరల్డ్ క్లాస్ క్రికెట్ స్టేడియం ఇప్పటికే అందుబాటులో ఉంది. భోగాపురం ఎయిర్ పోర్టు త్వరలో పూర్తికాబోతోంది. దేశంలో 5వ అతిపెద్ద ఆర్థిక నగరంగా విశాఖపట్నం అ వతరిం చబోతోంది.

**ఇన్నొవేషన్, బిజినెస్ హబ్ గా తీర్చిదిద్దుతాం**

విశాఖనగరాన్ని ఆతిథ్యం, వాణిజ్యం, ఆవిష్కరణల కేంద్రంగా మార్చే మా ప్రయాణంలో తాజ్ వరుణ్ గ్రూప్ కొత్త పెట్టుబడి మరో మైలురాయిగా నిలుస్తుంది. ఈ ప్రాజెక్ట్ లో ?500 కోట్ల సంయుక్త పెట్టుబడి రాష్ట్రానికి రానుంది. ఆంధ్రప్రదేశ్ లో ప్రీమియం హోటల్, గ్రేడ్ ఆఫీస్ బ్లాక్ రెండూ కలిగి ఉన్న ఏకైక పెట్టుబడి ఇది. ఈ పరిణామం విశాఖ నగరం యొక్క స్కైలైన్‌ను పునర్నిర్వచించడమేగాక లగ్జరీ, వ్యాపారం, ఆవిష్కరణలలో కొత్త ప్రమాణాలను నిర్దేశిస్తుంది.ఈ ప్రాజెక్ట్ ద్వారా ఫేజ్ 1లో 3,500 ప్రత్యక్ష ఉద్యోగాలు, అదనంగా 500 పరోక్ష ఉద్యోగాలను లభిస్తాయి. మన యువతకు జీవనోపాధి అవకాశాలు, వైజాగ్‌లో బలమైన ఆర్థిక వ్యవస్థకు పునాదికి దోహదపడుతుంది. ఈ ప్రాజెక్ట్ కేవలం ఒక లగ్జరీ హోటల్ గా మాత్రమే కాకుండా భవిష్యత్తు ఔత్సాహికుల కోసం ఒక మంచి పర్యావరణ వ్యవస్థను సృష్టిస్తుంది. యువ పారిశ్రామికవేత్తలు, %×% నిపుణులు స్థాపించే స్టార్టప్‌లను ఇంక్యుబేట్ చేయడానికి ఆఫీస్ టవర్ ప్రత్యేక ప్రాంతాలను కలిగి ఉంటుంది. విశాఖ మహానగరం భారతదేశ భవిష్యత్తును నిర్దేశించే కొత్తతరం కంపెనీలకు కేంద్రబిం దువుగా, ఆవిష్కరణల కేంద్రంగా ఉండాలని మేము కోరుకుంటు న్నాం. చంద్రబాబు నాయుడు గారి నాయక త్వంలో ఆంధ్రప్రదేశ్ గ్లోబల్ టెక్నాలజీ, బిజినెస్ హబ్ గా మారే దిశగా వేగంగా అడుగులు వేస్తోంది. వేగవంతమైన పారిశ్రామికీకరణ కోసం స్టార్టప్‌లకు మద్దతు ఇవ్వడం, పరిశ్రమలు అభివృద్ధి చెందగల డైనమిక్ పర్యావరణ వ్యవస్థను అభివృద్ధి చేసేందుకు మేము కట్టుబడి ఉన్నాం.

**స్నేహపూర్వక విధానాలతో పెరిగిన నమ్మకం**

ఆంధ్రప్రదేశ్ లో మేము తిరిగి అధికారంలోకి వచ్చినప్పటి నుండి పెట్టుబడులను గత పది నెలల్లోనే ఆర్సెలర్ మిట్టల్, బిపిసిఎల్, టిసి ఎస్, ఎన్టిపిసి, ఎల్ జి, టాటా పవర్ వంటి అనేక ప్రధాన సంస్థలు ?8 లక్షల కోట్ల విలువైన పెట్టుబ డులు, 5 లక్షలకు పైగా ఉద్యోగావకాశాలు కల్పించడానికి ముందుకువచ్చాయి. ఈ పెట్టుబడులు మేం నిర్మిస్తున్న ప్రగతిశీల ఆంధ్రప్రదేశ్ కు నిదర్శనం. భారతదేశ మలిదశ ఆర్థికవృద్ధికి నాయకత్వం వహిం చేందుకు ప్రస్తుతం ఎపి సిద్ధంగా ఉంది. చంద్రబాబుగారి నేతృత్వంలో చేపడుతున్న స్నేహపూర్వక, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాల కారణంగా పరిశ్రమదారుల్లో నమ్మకం పెరగడ మేగాక ఎపి భవిష్యత్తుపై ఆశలు చిగురించాయి. మా ప్రభు త్వంపై నమ్మకంతో విశాఖనగరాన్ని తమ తదుపరి పెట్టుబడులకు ప్రధాన గమ్యస్థానంగా ఎంచుకున్న తాజ్ - వరుణ్ గ్రూప్ నాయక త్వానికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు. మేము మా ఎన్నికల మ్యానిఫెస్టోలో 20 లక్షల ఉద్యోగాలను కల్పిస్తామని రాష్ట్రప్రజలకు ధైర్యంగా వాగ్దానం చేసాం. ఇచ్చిన మాట నిలబెట్టుకునే దిశగా ప్రస్తుతం మేం అడుగులు వేస్తున్నాం. రాష్ట్రంలో సృష్టించబడే ప్రతి ప్రత్యక్ష ఉద్యోగం మరో నాలుగు పరోక్ష ఉద్యోగాలను సృష్టిస్తుంది. ఇది రాష్ట్ర సమగ్రాభి వృద్ధికి దోహదపడుతుంది. ఆంధ్ర ్రప్రదేశ్ లో పారిశ్రామిక పునరు జ్జీవనం కోసం మేం అనుసరిస్తున్న వ్యాపార అనుకూల విధానాలు... ఎపిని ఆవిష్కరణల కేంద్రంగా, స్థిర మైన ఆర్థికాభివృద్ధి దిశగా ముం దుకు నడిపిస్తాయి. ఈ క్రమంలో విశాఖపట్నం ఎపికి గుండెకాయగా నిలుస్తుంది. ఇది ప్రారంభం మాత్రమే... రాబోయే రోజుల్లో విశాఖను మరింత పచ్చదనంగా, సంపన్నవంతంగా, ఎకనమిక్ పవర్ హౌస్ గా తీర్చి దిద్దేందుకు అందరం కలసికట్టుగా కృషిచేద్దామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

**విశాఖకే మణిహారంగా తాజ్ వరుణ్ బీచ్ శ్యాండ్స్**

హెరిటేజ్ గ్రూప్ ఎండి నారా భువనేశ్వరి మాట్లాడుతూ.... వరుణ్ గ్రూప్ ఆధ్వర్యాన నిర్మితం కానున్న తాజ్- వరుణ్ బే శ్యాండ్స్ హోటల్ విశాఖనగరానికేగాక ఎపికే మణిహారంగా నిలువబోతోందని తెలిపారు. వరుణ్ గ్రూప్ అధినేత ప్రభుకిషోర్ టీమ్ వర్క్ తో ఈ కొత్తప్రాజెక్టును విజయవంతంగా పూర్తిచేస్తారని అన్నారు. పదవులతో సంబంధం లేకుండా ప్రభు కిషోర్ తమ కుటుంబానికి ఎల్లవేళలా మా కుటుంబంపై అప్యాయత కనబరుస్తూ మద్దతుగా నిలిచారు, ఆయన వండర్ ఫుల్, డిసిప్లెయిన్ ఎంటర్ ప్రెన్యూర్ అని అన్నారు. ఎంతఎత్తుకు ఎదిగినా హుందాగా నిరాడంబరమైన జీవనాన్ని సాగిస్తూ సంస్థను విజయపథంలో నడిపిస్తు న్నారని తెలిపారు. ప్రభుకిషోర్ విజయంవెనుక ఆయన భార్య లక్ష్మి పాత్ర కీలకమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో వరుణ్ గ్రూప్ చైర్మన్ ప్రభుకిషోర్, ఎండి వరుణ్ దేవ్, డైరక్టర్ హర్ష, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయు డు, మాజీ కేంద్ర మంత్రి అశోక్ గజప తిరాజు, టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, విశాఖ ఎంపీ ఎం. శ్రీభరత్, అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్, నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర మం త్రులు వంగలపూడి అనిత, నాదెండ్ల మనో హర్, కొల్లు రవీంద్ర, కోవూరు ఎమ్మెల్యే వేమి రెడ్డి ప్రశాంతి రెడ్డి, విశాఖ ఎమ్మెల్యేలు విష్ణుకుమార్ రాజు, వెలగపూడి రామకృష్ణ, ఏసిఏ మాజీ చైర్మన్ గంగరాజు, మాజీ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు పాల్గొన్నారు.

# రహదారి విస్తరణ

విశాఖపట్నం, మార్చి 31, మేజర్ న్యూస్ : అనకాపల్లి నుంచి అచ్యుతాపురం వరకు సుమారు 14కి.మీ.ల పొడవైన రోడ్డు విస్తరణ పనులకు రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన చేశారు. యువగళం పాదయాత్ర సమయంలో ఈ ప్రాంత ప్రజలు రహదారి విస్తరణ చేపట్టాలని యువనేత లోకేష్ కు విన్నవించారు. ఆనాడు లోకేష్ ఇచ్చిన హామీ మేరకు ప్రస్తుతం డబుల్ రోడ్డుగా ఉన్న ఈ రహదారిని రూ.347 కోట్ల ఆసియా డెవలప్ మెంట్ బ్యాంక్ (ఎడిబి) ఆర్థికసాయంతో 4లైన్ల రహదారిగా విస్తరించనున్నారు. రెండేళ్ల కాలవ్యవధిలో చేపట్టే ఈ ప్రాజెక్టులో భాగంగా ప్రధానంగా అచ్యుతాపురం జంక్షన్ వద్ద ఫ్లైఓవర్ తోపాటు రెండు మైనర్ బ్రిడ్జిలు, 47 కల్వర్టులు నిర్మిస్తారు. ఈ ప్రాంతం విశాఖ-చెన్నయ్ ఇండస్ట్రియల్ కారిడార్ (వీసీఐసీ), జవహర్‌లాల్ నెహ్రూ ఫార్మా సిటీ, స్పెషల్ ఎకనమిక్ జోన్ లో భాగంగా రాంబిల్లి, అచ్యుతపురం, పరవాడ వద్ద అభివృద్ధి చేస్తున్న పారిశ్రామిక సమూహాలకు దగ్గరగా ఉంది. దీంతో భవిష్యత్ ట్రాఫిక్ రద్దీని దృష్టిలో పెట్టుకొని ఈరోడ్డు విస్తరణ చేపట్టాలని నిర్ణయించారు. ఈ రోడ్డు విస్తరణ ప్రాజెక్ట్ రోడ్డు అనకాపల్లి సమీపంలోని ఎన్‌హెచ్ 16 జంక్షన్ వద్ద ప్రారంభమై అచ్యుతాపురం వద్ద ముగుస్తుంది. ఈ రహదారి హరిపాలెం రోడ్డు, పూడిమడక రోడ్డు వెంబడి నివాసాలు, పారిశ్రామిక సంస్థలు, మత్స్యకార గ్రామాలకు ప్రధాన కనెక్టివిటీని అందిస్తుంది. ఇది అచ్యుతాపురం, రాంబిల్లి మండలాల్లో 5595.47 ఎకరాల విస్తీర్ణంలో అభివృద్ధి చేస్తున్న కు ప్రధాన కనెక్టివిటీని అందిస్తుంది. అనకాపల్లి సమీపాన నక్కపల్లి వద్ద ఆర్సెలర్ మిట్టల్ సంస్థ రూ.1.4లక్షల కోట్లతో కొత్తగా నిర్మించతలపెట్టిన స్టీల్ ప్లాంట్ కు కూడా కనెక్టివిటీని సులభతరం చేస్తుంది. ఈ రహదారి ఏపీఎస్ఈజెడ్ 180 పరిశ్రమల చుట్టూ ఉన్న ఇతర కీలక పారిశ్రామిక ప్రాంతాలను జిల్లా ప్రధాన కార్యాలయానికి అనుసంధానించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ప్రతిరోజూ లక్ష కంటే ఎక్కువ మంది ఉద్యోగుల రోజువారీ రాకపోకలను సులభతరం చేస్తుంది. అచ్యుతాపురం, మునగపాక, అనకాపల్లి మండల నివాసితులకు ట్రాఫిక్ కష్టాలను తగ్గిస్తుంది. అనకాపల్లి - అచ్యుతాపురం రహదారి ఇరుకుగా ఉండి తరచూ రోడ్డుప్రమాదాలు జరుగుతుండటంతో రోడ్డు విస్తరణ చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ కార్యక్రమంలో శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు, టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మంత్రులు వంగలపూడి అనిత, కొల్లు రవీంద్ర, యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్, యలమంచిలి టిడిపి ఇన్చార్జి ప్రగఢ నాగేశ్వర రావు, హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్ తాతయ్య బాబు తదితరులు పాల్గొన్నారు.

# లోకేష్, నాదెండ్లతో బీవీ రామ్ భేటీ



**విశాఖపట్నం, మార్చి 31 మేజర్ న్యూస్ :** రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ను.. తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ సోమవారం విడి విడి గా కలుసుకున్నారు. ముందుగా నారా లోకేష్ ను రామ్ నగర్ లోని తెలుగుదేశం పార్టీ విశాఖ ప్రధాన కార్యాలయంలోనూ, నాదెండ్ల మనోహర్ ను సీతమ్మ పేట లోని జనసేన కార్యాలయంలోనూ కలుసుకున్నారు. ఈ సందర్భంగా బి.వి.రామ్ మీడియాతో మాట్లాడుతూ.. అధికారులు అనుసరిస్తున్న విధానాలు కూటమి ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చే విధంగా ఉన్నాయన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ప్రస్తుత స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, జీవీఎంసీ మాజీ మేయర్ సబ్బం హరి నివాస గృహాలతో పాటు.. ప్రపంచ ప్రఖ్యాతి పొందిన గీతం విశ్వవిద్యాలయంలో కొంత భాగాన్ని కూడా ఎటువంటి నోటీసులు జారీ చేయకుండానే అధికారులు కూల్చివేతలకు పాల్పడ్డారన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్.. పంతులు గారి మేడ ప్రాంతంలో అక్రమ నిర్మాణం నిర్మిస్తున్నప్పటికీ వెంటనే కూల్చివేయకుండా నోటీసులు జారీ చేశారన్నారు. ఈ క్రమంలోనే అమర్నాథ్ హైకోర్టుకు వెళ్లి కూల్చివేతలను అడ్డుకున్నారని తెలిపారు. ఈ ప్రక్రియకు పరోక్షంగా అధికారుల వైఖరే కారణమని బి.వి.రామ్ ఆరోపించారు. అధికారులు ఇప్పటికీ ఎందుకు వైసీపీకి కొమ్ముకాస్తున్నారో అర్థం కావడం లేదని విచారం వ్యక్తం చేశారు. తాజాగా.. కూటమి ప్రభుత్వం మంచి ప్రభుత్వం కాబట్టి.. శారదా పీఠానికి ముందుగా నోటీసులు జారీ చేసిందన్నారు. అయినప్పటికీ మరో మూడు వారాలు గడువు కావాలని పీఠం కోరడం అందుకు.. తహసీల్దార్ అంగీకరించడం సబబు కాదన్నారు. ఇదిలా ఉండగా పెందుర్తి లోని ఆక్రమిత భూములలో శారదాపీఠం నిర్మించారని.. ప్రభుత్వం దృష్టి సారించారని గత అక్టోబర్ నుంచి పోరాటం చేస్తున్నామని తెలిపారు. హిందూ వాదిగా ఆలయాల కూల్చివేత తమ అభిమతం కాదని.. ఆక్రమిత భూమిలో ఉన్న ఆలయాలను ప్రభుత్వమే స్వాధీనం చేసుకొని నిర్వహించాలని కోరుతున్నామన్నారు. అధికారులు అనుసరిస్తున్న వైఖరి,శారదా పీఠం అంశాన్ని నారా లోకేష్, నాదెండ్ల మనోహర్ దృష్టి కి తీసుకు వెళ్లామన్నారు. అధికారుల వైఖరిలో మార్పు రాకపోతే సమస్యను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకు వెళ్తామని రామ్ హెచ్చరించారు. తెలుగు శక్తి యువత అభివృద్ధి సలహాదారు వి. వంశీ బాబు, పి.శ్రీనివాసరావు, పి.రితేష్ తదితరులు కలిసిన వారిలో ఉన్నారు.

## వైపిఎల్ 8 విన్నర్ వైఎంసిఏ జట్టు



**నరసన్నపేట మార్చి 31 మేజర్ న్యూస్ :** నరసన్నపేట కళాశాల మైదానంలో వైఎంసిఏ ఆధ్వర్యంలో నిర్వహించిన వైపిఎల్ 8 డే అండ్ నైట్ క్రికెట్ పోటీలలో నరసన్నపేట వైఎంసిఏ జట్టు వై పి ఎల్ కప్ కైవసం చేసుకుంది. నరసన్నపేట వై ఎం సి ఏ క్రికెట్ టీం, సబ్ సెంటర్ బాయ్స్ క్రికెట్ టీం మధ్య హోరాహోరీగా జరిగిన పోటీలో వై ఎం సి ఏ జట్టు విజయం సాధించింది. మొదట టాస్ గెలుచుకున్న వై ఎం సి ఏ జట్టు బౌలింగ్ ఎంచుకొని 8.4 ఓవర్లలో 37 రన్నులు ఇచ్చి 10 వికెట్లు తీసుకుంది. అనంతరము డైటింగ్ చేపట్టిన వైఎంసీఏ జట్టు 5.4 ఓవర్లలో ఒక్క వికెట్ కోల్పోయి 41 పరుగులతో విజయం సాధించింది. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా వంశీ, ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ గా లింగా, బెస్ట్ బ్యాట్స్మెన్ గా సాత్విక్, బెస్ట్ బౌలర్ గా కే గణేష్ ప్రతిభ కనబరచడంతో బహుమతులు అందుకున్నారు. వై ఎం సి ఏ, వై పి ఎల్ 8 విజేత అయిన వై ఎం సి ఏ జట్టుకు 51 వేల రూపాయల క్యాష్ ప్రైజ్, రన్నర్ గా నిలిచిన సబ్ సెంటర్ టీంకు 25 వేల రూపాయలు క్యాష్ ప్రైజ్ మెమొంటోళ్లను జిల్లా తెలుగు యువత మెండ దాసు నాయుడు, అధ్యక్షులు వై ఎం సి ఏ సెక్రటరీ గొద్దు చిట్టిబాబు అందించారు. బహుమతి ప్రజెంటేషన్ లో టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు బలగ ప్రహర్ష, క్రికెట్ కోచ్ శ్రీనివాస్ క్రికెట్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి అండ



**నరసన్నపేట మార్చి 31 మేజర్ న్యూస్ :** నరసన్నపేట మండలం,ఉర్లాం గ్రామంలో తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సభ్యత్వం కార్డులను తెలుగుదేశం పార్టీనాయకులకు ,కార్యకర్తలకు అందజేసిన ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు సభ్యత్వం కార్డులే అసలైన గుర్తింపుని అధికారంతో సంబంధం లేకుండా ఎప్పుడు ప్రజల కోసం పనిచేసే పార్టీ తెలుగుదేశం పార్టీ అని కొనియాడారు. ఈ సభ్యత్వం కార్డులను జిల్లా,మండల ,గ్రామ స్థాయి నాయకులు ,కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి కార్డులు పంపిణీ చేయాలని పార్టీ నాయకులకు,కార్యకర్తలకు పార్టీ సభ్యత్వం ఉండి ఏదైనా జరగరాని ప్రమాదం జరిగితే ఆ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకునేందుకు 5 లక్షల రూపాయలు బీమా కల్పించడం జరిగిందని అన్నారు. నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన మాట్లాడుతూ ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా తెలుగుదేశం పార్టీ కార్యకర్తల కుటుంబాలు పిల్లలకు ఎన్నో విధాలుగా ఉపయోగపడుతుందని, ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని అని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన, మండల పార్టీ అధ్యక్షులు శిమ్మ చంద్రశేఖర్, జల్లు చంద్రమౌళి ,అడపా చంద్రశేఖర్ , కన్నేపల్లి ప్రసాద్ పంతులు ,పూతి రమణ ,రావాడ కృష్ణ , చమళ్ళ వామన మూర్తి, యగళ్ళ విజయ , సర్పంచ్లు,మాజీ సర్పంచ్లు ,మాజీ ఎంపీటీసీ సభ్యులు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫ్యాప్టో జిల్లా నూతన కార్యవర్గం



**శ్రీకాకుళం మార్చి 31 మేజర్ న్యూస్ :** శ్రీకాకుళం యుటిఎఫ్ భవన్లో ఫ్యాప్టో చైర్మన్ మదన్ మోహన్ రావు అధ్యక్షతన సోమవారం నిర్వహించిన ఫ్యాప్టో జిల్లా కమిటీ సమావేశం గత మూడు సంవత్సరాలు ఫ్యాప్టో కార్యక్రమాలను సమీక్షించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందించడం జరిగింది. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో) శ్రీకాకుళం జిల్లా చైర్మన్గా బమ్మిడి శ్రీరామ్ మూర్తి (యుటిఎఫ్ ), సెక్రటరీ జనరల్ గా పడాల ప్రతాప్ కుమార్ (బి టి ఏ ), కో చైర్మన్లుగా పూజారి హరి ప్రసన్న (డిటిఎఫ్ ), వాల్తేటి సత్యనారాయణ (హెచ్ఎంఏ ), డిప్యూటీ సెక్రటరీ జనరల్ గా ఎస్వీ రమణమూర్తి (ఎస్ టి యు ), మజ్జి మదనమోహన్రావు (ఏపీటీఎఫ్ 257), బి వెంకటేశ్వర్లు (ఏపీటీఎఫ్ 1938), కోశాధికారిగా కే జగన్ మోహన్ రావు (ఆప్టా), కార్యవర్గ సభ్యులుగా ఎల్ బాబురావు, ఎస్ రమేష్ బాబు, పి కృష్ణారావు, వై వాసుదేవరావు, జి రమణ, ఎస్వి అనిల్ కుమార్, బి రవి, ఎస్ఎస్ఎల్వీ పూర్ణిమ, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పరిష్కారానికై ఏప్రిల్ 2న జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించాలని సమావేశం పిలుపునిచ్చింది. సమావేశంలో యుటిఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్, డిటిఎఫ్ విజయనగరం జిల్లా కార్యదర్శి కొమ్ము అప్పలరాజు, యుటిఎఫ్ జిల్లా కోశాధికారి బి రవికుమార్ పాల్గొన్నారు.

## యువత బెట్టింగులు, ఆన్లైన్ గేములు ఆడితే కఠిన చర్యలు: ఎస్ఐ ప్రసాద్ రావు



**మునగపాక మార్చి 31 మేజర్ న్యూస్ :** యువత బెట్టింగులు, ఆన్లైన్ గేమ్లు, ఆడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ పి ప్రసాద్ రావు తెలిపారు, మండల ప్రజలకు తెలియజేయునది ఏమనగా ఎవరైనా బెట్టింగ్లకు పాల్పడినట్లు అయితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం అయినది, ఎవరి దృష్టి కైనా బెట్టింగ్లు సంబంధించిన సమాచారం తెలిసినట్లయితే వెంటనే మా దృష్టికి తీసుకురావాలని పత్రికా సోదరుల ద్వారా అందరిని విజ్ఞప్తి చేస్తున్నాం.

## మాడుగులలో ఘనంగా రంజాన్ వేడుకలు

**మాడుగుల మార్చి 31 మేజర్ న్యూస్ :** మాడుగుల గ్రామంలో ఘనంగా రంజాన్ పండుగ వేడుకలు నిర్వహించారు. సోమవారం ఉదయం కమిటీ అధ్యక్షులు షేక్ మస్తాన్ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఒకరికి ఒకరు హత్తుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ప్రతి ఏడాదిలాగే ఈ ఏడాది కూడా అధిక సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొని వారి భక్తి భావాలను చాటుకొని ఆనందంగా గడిపారు. అనంతరం స్థానిక స్మశాన వాటికకు ముస్లిం సోదరులు చేరుకొని మృతి చెందిన బంధువుల ఆత్మ శాంతి చేకూరాలని ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సెక్రటరీ షేక్ కాలేశా వల్లి. క్యాషియర్ షేక్ సులేమాన్ ఉపాధ్యక్షులు ఇస్మాయిల్ హసేన్, నవాబ్ పెద్దలు ఇషాక్ వల్లి, షేక్ నజీర్ వల్లి తదితరులు పాల్గొన్నారు.


### తహసీల్దార్ వారి కార్యాలయం, గాజువాక

**2024-యుఎల్సిఎన్ఓసి - 3611 తేది 3-2-2025**

**పత్రికా ప్రకటన**

గాజువాక మండలం, తుంగ్లాం గ్రామ కాపురస్తులు శ్రీ సి.హెచ్.వి. యు.ఎస్.ఎ.బాబు, తండ్రి: రామారావు (లేటు), గారు క్రింద పట్టికలో తెలిపిన భూమికి (NOC) నిరభ్యంతర ధృవీకరణ పత్రము మంజూరు చేయవలసినదిగా కోరియున్నారు.

| గ్రామము పేరు | ప్లాట్ నెం. | సర్వే నెం. | విస్తీర్ణం |
|---|---|---|---|
| తుంగ్లాం | 201 | 71-2D2B | 425 చదరపు గజములు |

పైన తెలిపిన భూమికి 'నిరభ్యంతర ధృవీకరణ పత్రము' మంజూరు చేయుటకు ఎవరికైనా ఎటువంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన అందిన 15 దినములలోగా శ్రీ తహసీల్దార్, గాజువాక వారికి లిఖితపూర్వకముగా తెలియజేయవలసినదిగా కోరడమైనది.

తహసీల్దార్, గాజువాక

### తహసీల్దార్ వారి కార్యాలయం, గాజువాక

**2018/యుఎల్సి ఎన్ఓసి - 19003 తేది 20-02-2023**
Sl.No. 61/2024

**పత్రికా ప్రకటన**

గాజువాక మండలం, తుంగ్లాం గ్రామ కాపురస్తులు శ్రీములకలపల్లి అన్వేష్, తండ్రి: గురన్న (లేటు) గారు క్రింద పట్టికలో తెలిపిన భూమికి (NOC) నిరభ్యంతర ధృవీకరణ పత్రము మంజూరు చేయవలసినదిగా కోరియున్నారు.

| గ్రామము పేరు | ప్లాట్ నెం. | సర్వే నెం. | విస్తీర్ణం |
|---|---|---|---|
| తుంగ్లాం | 124 | 101 | 31 చదరపు గజములు |
| | | 71-2D2B | 236 చదరపు గజములు |

పైన తెలిపిన భూమికి 'నిరభ్యంతర ధృవీకరణ పత్రము' మంజూరు చేయుటకు ఎవరికైనా ఎటువంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన అందిన 15 దినములలోగా శ్రీ తహసీల్దార్, గాజువాక వారికి లిఖితపూర్వకముగా తెలియజేయవలసినదిగా కోరడమైనది.

తహసీల్దార్, గాజువాక

## అసమానతలు లేని సమాజం కావాలి



**పలాస, మార్చి 31. మేజర్ న్యూస్:** అసమానతలు లేని సమాజం కావాలని పలువురు వక్తలు పేర్కొన్నారు.కలం,గళం క్రియేషన్ ఆధ్వర్యంలో సోమవారం కాశీబుగ్గ పాత బస్టాండ్,రైల్వే గ్రౌండ్ పరిసర ప్రాంతాల్లో..సమ సమాజ స్థాపన కోసం పాట చిత్రీకరణ జరిగింది.ఈ సందర్భంగా నగిరి.కరుణాకర్ మాట్లాడుతూ అసమానతలు లేని సమాజం కోసం.. పాటుబడిన మహనీయుల జీవిత చరిత్ర మరియు జన్మదినాలు..గుర్తుచేస్తూ..ప్రజల్లో చైతన్యం కొరకు ప్రజలందరూ ముందు ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో పిట్ట జోగారావు,ఎం.ఎన్.ఎస్ జిల్లా కమిటీ అధ్యక్షులు గీతారాణి, ఏపీఎన్జీవో మరియు గ్రీన్ ఆర్మీ అధ్యక్షులు బోనెల గోపాల్, ఉపాధ్యాయులు బోకర దుర్యోధన,చెల్లూరు పద్మలోచన,సూర్యం,తెప్ప.పాపారావు, పౌరహక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు పత్రి దానేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎందరికో జీవితాన్ని ప్రసాదించిన చదువుల గుడి ఎన్టీఆర్ మున్సిపల్ హైస్కూల్ :ఎమ్మెల్యే శంకర్



**శ్రీకాకుళం, మార్చి 31, మేజర్ న్యూస్:** ఎంతో ప్రతిష్టాకరమైన ఎందరికో జీవితాన్ని ప్రసాదించిన చదువుల గుడి ఎన్టీఆర్ మున్సిపల్ హైస్కూల్ అని శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్ తెలిపారు. శ్రీకాకుళం జంక్షన్ వద్ద ఉన్న మున్సిపల్ హై స్కూల్ తిలక్ హాల్ ఆధునికన పనులకు ఓల్డ్ స్టూడెంట్ అసోసియేషన్ విన్నపం మేరకు నాటి ఎంపీ నేటి కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, ఎంపీ నిధులు 50 లక్షల మంజూరు చేయడం జరిగిందని ఆ నిధులు చాలక పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయని ఎమ్మెల్యే తెలిపారు. పూర్తిగా పరిశీలించామని పనులు పూర్తి చేసేందుకు మరో 30 లక్షలు అవసరం ఉందని త్వరలో టెండర్లు పిలిచి ఈ పనులు పూర్తి చేసే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుందని తెలిపారు. ప్రభుత్వ నిధులే కాకుండా దాతలు ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్ పూర్తిస్థాయి సహకారం అందించాలని ఎందరికో గొప్ప వ్యక్తులుగా తయారు చేసే ఈ దేవాలయం లాంటి హై స్కూల్ కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని తెలిపారు. ఈ కార్యక్రమానికి స్థానిక నాయకులు, ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే శంకర్



**శ్రీకాకుళం మార్చి 31, మేజర్ న్యూస్:** శ్రీకాకుళం పట్టణంలోని జామియా మసీదు , సింగపురంలోని ప్రముఖ మసీదుల్లో ముస్లిం సోదరులు రంజాన్ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో రంజాన్ ప్రార్థన చేశారు ఈ కార్యక్రమానికి శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యులు గొండు శంకర్ పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, నెలరోజుల పాటు ఎంతో కఠోర దీక్షతో ఉపవాసాలు చేసి రంజాన్ వేడుకలను జరుపుకోవడం ఎంతో విశేషమని, ఇటువంటి కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందని తెలిపారు. శాంతి సౌభ్రతత్వం, ఐకమత్యం ఒకరికొకరు అనురాగాలు పంచుకోవడం ముస్లిం సోదరులు వారి స్నేహభావం ఎంతో గొప్పదని, ముస్లిం సోదరులు అంటే ఎంతో గౌరవం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రంజాన్ తోఫా కిట్లు అందజేత



**మెళియాపుట్టి. మార్చి 31. మేజర్ న్యూస్:** రంజాన్ పర్వ దినాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా కిట్లను మెలియాపుట్టి మండల మాజీ టిడిపి అధ్యక్షుడు అనపాన రాజశేఖర్ రెడ్డి అందజేశారు. సోమవారం మెలియాపుట్టి మండల కేంద్రం లో ముస్లిం సోద రులతో ఆయన ముచ్చటించారు. ముస్లిం సోదరులకు రంజాన్ శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రంజాన్ తోఫా (పంచదార, గోధుమపిండి, బెల్లము బటానీలు,శనగపప్పు, ఆయిల్ ప్యాకెట్టు పాల ప్యాకెట్ తో కూడిన) రంజాన్ తోఫా కిట్టును 30 మంది ముస్లిం కుటుంబాలకు అందజేశా రు. ఈ కార్యక్రమంలో ముస్లిం మతపెద్దలు షేక్ సయ్యద్,షేక్ చాంద్,సయ్యద్ ఇస్మాయిల్,షేక్ మస్తాన్,షేక్ రహతుల్లా,సయ్యద్ ఇబ్రహీం,షేక్ గలిబ్,దుక్క శంకర రెడ్డి,గాలి రామకృష్ణారెడ్డి, గణపతి రావు తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ వేడుకల్లో ఎమ్మెల్యే బగ్గు



**నరసన్నపేట మార్చి 31 మేజర్ న్యూస్:** నరసన్నపేట పట్టణంలో జామియా మసీదులో రంజాన్ వేడుకల్లో పాల్గొని ఎమ్మె ల్యే మాట్లాడుతూ సహనాన్ని దాన దయ గుణాన్ని సోదరాభావాన్ని శాంతి సామరస్యాలను పెంపొం దించి మనలో కొత్త ఉత్సాహాన్ని నింపాలని ఆకాంక్షిస్తూ పవిత్రమైన పర్వదినం రంజాన్ పండుగని ఆనందంగా జరుపుకోవాలని కోరుకుంటూ ముస్లిం సోదర సోదరీమణులందరికీ రంజాన్ శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ రోణంకి కృష్ణనాయుడు, పట్టణ పార్టీ అధ్యక్షులు కింజరాపు రామారావు , వార్డు సభ్యులు గొలివి రామారావు ,బతకల సంతోషి , పుచ్చల కల్పన మరియు ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.





## 7 నుండి శ్రీవారి బ్రహ్మోత్సవాలు



**నరసన్నపేట మార్చి 31 మేజర్ న్యూస్ :** నర్సంపేట పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు చామర్తి సత్యసాయి కృష్ణమాచార్యులు సాధ్యంలో, ఇప్పిలి శ్రీనివాసాచార్యులు బ్రహ్మత్వంలో మే 7వ తేదీ నుండి 16వ తేదీ వరకు అంగరంగ వైభవంగా శ్రీనివాసులు బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నారు. ఆగమ శాస్త్రానుసారము ప్రతిరోజు సుప్రభాత సేవ, తిరువారాధన, మంగళ శాసనం, నవ కలశ స్వప్నం, విశేషహోమములు, తిరువీధి, హారతి వివిధ వాహన సేవలు నిర్వహించనున్నారు.

8వ తేదీన హంస వాహన సేవ, 9వ తేదీన శాషవాహనం సేవ, 10వ తేదీన అశ్వవాహన సేవ, 11వ తేదీన హనుమంతు వాహన సేవ, 12వ తేదీన గరుడ వాహన సేవ, 13వ తేదీన సింహ వాహన సేవ, 14వ తేదీన చంద్రప్రభ వాహన సేవ, 15వ తేదీన గజవాహన సేవ, 16వ తేదీన సూర్యప్రభ వాహన సేవ నిర్వహిస్తారు. 16వ తేదీ శుక్రవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో శ్రీ భూదేవి శ్రీదేవి సమేత వెంకటేశ్వర స్వామి, సీతారాములు, పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. 17వ తేదీన శనివారం శ్రీ పుష్పయాగం నిర్వహిస్తారు. ఈ బ్రహ్మోత్సవ మహోత్సవ సారథులు జోస్యుల జగన్నాథ శర్మ మావుడూరు జగదీష్ బాబు, ఆలయ ప్రధాన అర్చకులు చామర్తి సత్యసాయి కృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ నిర్ణయించింది. ఉగాది సందర్భంగా శ్రీ వెంకటేశ్వర ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో బ్రహ్మోత్సవాల గోడ పత్రికను విడుదల చేశారు. శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో పాల్గొనే భక్తులు విశేష పూజలు నిర్వహించుకునేందుకు, స్వామివారి కల్యాణోత్సవాల్లో పాల్గొనేందుకు అవసరమగు వివరాలు కోసం ఆలయ ప్రధాన అర్చకులు చామర్తి సాయి కృష్ణమాచార్యులు తెలిపారు.

## ముస్లిం సోదరులకు తోఫా కిట్లు పంపిణీ



**శ్రీకాకుళం, మార్చి 31, మేజర్ న్యూస్:** : రంజాన్ మాసం పురస్కరించుకొని, శ్రీకాకుళం పట్టణంలోని విశాఖ ఏ కాలనీ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ముస్లిం సోదరులకు రంజాన్ పురస్కరించుకొని రంజాన్ తోఫా కిట్లు పంపిణీ , కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు గారు తో కలిసి శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్ చేతుల మీదుగా అందించారు. 250 మంది ముస్లిం సోదరులకు ఈ తోఫా కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సర్వమత సమ్మేళన మన భారతావనిలోక్రైస్తవ ముస్లిం హిందువు, అనే తారతమ్యం ,లేకుండా అన్ని మతాల వారికి సంక్షేమ పథకాలు అందించడమే ఎన్ డీ ఏ ప్రభుత్వ లక్ష్యమని, తెలుగుదేశం ప్రభుత్వం. పేదల అభ్యున్నతికి ప్రజా సంక్షేమానికి పెద్దపేట వేస్తుందని అన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్రాంతి కానుకలు, రంజాన్ తోఫా, ఇలాంటి కార్యక్రమాలు ఉండేవని వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని కనుమరుగైపోయాయని, మళ్లీ ప్రస్తుతం అందరికీ ఆమోదియోగ్యంగా పరిపాలన అందిస్తుందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

రంజాన్ తోఫా కిట్లు , గోధుమపిండి 5కేజీలు లు , పంచదార 2కేజీ, సేమ్యా కేజీ,, ఖర్జూరం అర కేజీ, నెయ్యి 100 గ్రాములు, అందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నగర అధ్యక్షులు మాదరపు వెంకటేష్, టిడిపి నగర మైనారిటీ విభాగం అధ్యక్షులు షేక్ నిజాముద్దీన్, ప్రధానమంత్రి 15 సూత్రాల అమలు కమిటీ పూర్వపు సభ్యులు బహదూర్ బాషా, ఎం.డి రఫీ, షేక్ సలీం, షేక్ హుస్సేన్, ఎండి జాంగిర్, షేక్ రిహాన్, షేక్ కమల్, టిడిపి మైనారిటీ మహిళా విభాగం నాయకులు ఆయేషా, షకీరా, జాస్మిన్, షేక్ పర్వీన్, నన్ని, షేక్ రేష్మ తదితరులు పాల్గొన్నారు.ముస్లిం సోదరులు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# మత్స్య సంపదపై పరిశోధనకు శ్రీనుకు డాక్టరేట్



రావికమతం మార్చి 31 మేజర్ న్యూస్: కొల్లేరు సరస్సు లో అంతరించిపోతున్న మత్స్య సంపదపై పరిశోధనకు డాక్టరేట్ పొందిన గట్రెడ్డి శ్రీనుకు సొంత ఊర్లో ఘనంగా స్వాగతం లభించింది. దొండపూడి గ్రామానికి చెందిన గట్రేటి వరహాలు దేవతమ్మ కుమారుడు శ్రీను ప్రాథమిక విద్యాభ్యాసం గ్రామంలో పూర్తిచేసి ఆపై కొత్తకోట జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్ చోడవరంలో డిగ్రీ పూర్తి చేశారు. ఆది కవి నన్నయ్య యూనివర్సిటీలో ఎంఎస్సీ జువాలజీ చదివారు. దీనిలో టాపర్ గా నిలవడంతో ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో రీసెర్చ్ ఫెలో కు ఎంపికయ్యారు. దీనిలో భాగంగా కొల్లేరు సరస్సు ఆనుకొని ఉన్న ప్రాంతాలలో పారిశ్రామిక వ్యర్థాలు, క్రిమిసంహారక మందులు ప్రభావంతో సరస్సులో మత్స్య సంపద లో వచ్చిన జన్యుపరమైన మార్పులు పై పరిశోధనలు చేశారు. సరస్సులో 46 రకాల మత్స్య జాతులు వాటి జీవన వైవిధ్యం , జన్యుపరమైన మార్పులు పై పరిశోధనలకు శ్రీనుకు ఈనెల ఏడో తారీఖున యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో యూనివర్సిటీ రీసెర్చ్ మరియు డెవలప్మెంట్ కోఆర్డినేటర్ పి.సుధాకర్ డాక్టరేట్ ప్రధానం చేశారు మత్స్య సంపద భవిష్యత్తులో అంతరించిపోకుండా ఈ పరిశోధనలు ఉపయోగపడతాయని సుధాకర్ అభిప్రాయపడ్డారని శ్రీను తెలిపారు .

సామాన్యమైన రైతు కుటుంబంలో పుట్టి ప్రభుత్వ పాఠశాలలో చదివి డాక్టరేట్ పొంది దొండపూడి గ్రామానికి పేరు తెచ్చిన శ్రీనుకు చదువు చెప్పిన ఉపాధ్యాయ సిబ్బంది, గ్రామస్తులు అభినందనలు తెలిపారు .

# సీఎం సహాయనిధి పేదలకు వరం: మంత్రి అచ్చెన్నాయుడు



కోటబొమ్మాళి, మార్చి 31, మేజర్ న్యూస్: ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్)తో రాష్ట్రంలోని ఎందరో పేదల ప్రాణాలు కాపాడుతున్నామని, ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరంలాంటిదని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. కోటబొమ్మాళి ఎన్టీఆర్ భవన్‌లో సోమవారం టెక్కలి నియోజకవర్గంకు చెందిన 14 మందికి లబ్ధి దారులకు రూ. 14,73, 550లు సీఎం సహాయనిధి చెక్కులను లబ్ధి దారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తోందని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో వైద్యం, విద్యకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ముఖ్యమంత్రికి, మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం మాజీ పిఏసిఎస్ అధ్యక్షులు కింజరాపు హరివర ప్రసాద్, టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆంధ్ర- అమెరికా అసోసియేషన్ సభలో పాల్గొన్న ఎమ్మెల్యే రవికుమార్



ఆమదాలవలస, మార్చి 31, మేజర్ న్యూస్: అమెరికాలో ఆంధ్ర- అమెరికా అసోసియేషన్ సభలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి ఆమదాలవలస ఎమ్మెల్యే, పీయూసీ చైర్మన్ కూన రవికుమార్ పాల్గొన్నారు. ఉగాది సందర్భంగా నిర్వహించిన ఈ సభలో ఆదివారం మాట్లాడుతూ రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఉగాది సందర్భంగా పీ-4 పథకం ద్వారా పేదరిక నిర్మూలనకు సీఎం చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని తెలిపారు. పేదరిక నిర్మూలించేందుకు ప్రపంచంలోనే మొదటిసారిగా పీపుల్ ప్రైవేట్ పబ్లిక్ పార్టనర్ షిప్ తో సరికొత్త ఆలోచనలను చేస్తున్నారని తెలిపారు. అమెరికాలో ఉన్న తెలుగు పారిశ్రామికవేత్తలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టి అభివృద్ధికి సహకరించాలని కోరారు.

## పార్టీలకతీతంగా గ్రామాలు అభివృద్ధి చేయాలి: ఎంపీటీసీ కృష్ణవేణి



మునగపాక, మార్చి 31 మేజర్ న్యూస్:మండలంలోని ఉమ్మలాడ గ్రామంలో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ సహకారంతో ఎంపీటీసీ నిధులు సుమారు 5 లక్షలతో సిసి రోడ్డు నకు ఎంపీటీసీ మొల్లేటి కృష్ణవేణి , కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు, ఈ సందర్భంగా కృష్ణవేణి మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని, మండల పరిషత్ సమావేశంలో అతిథిగా వచ్చిన స్థానికసభ్యులు సుందరపు విజయకుమార్ ఎన్నికల వరకే పార్టీలని, గ్రామాల అభివృద్ధి విషయంలో అందరూ కలిసికట్టుగా పనిచేయాలని సూచించారని ఎంపీటీసీ కృష్ణవేణి అన్నారు, అలాగే గతంలో ఎంపిటిసి నిధులు ఐదు లక్షలతో కాపు సంఘం కమ్యూనిటీ హాల్ కి కూడా నిధులు మంజూరు చేసామని గుర్తు చేశారు, ఈ కార్యక్రమంలో సూరిశెట్టి శివాజీ, మొల్లేటి గణేష్, మొల్లేటి ఆనంద్ , పల్లె నర్సింగ రావు,పల్లి రాజు, మొల్లేటి నారాయణరావు, ఎస్ రామకృష్ణ, శరణం సుబ్రహ్మణ్యం, మొల్లేటి పవన్ ,శరగడం రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జరిగిన రంజాన్ వేడుకలు

కశింకోట మార్చి 31, మేజర్ న్యూస్: మండల కేంద్రమైన కసింకోట మసీదులలో జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్కె బాబర్ ఆధ్వర్యంలో, కసింకోట మండలం లోని మజీద్ సయ్యద్ జాఫర్ సాధ్వర్యంలో రంజాన్ వేడుకలను ముస్లిం సోదరులందరూ ఘనంగా జరిపారు 2 మార్చి 2025 నుండి 31 మార్చి 2025 వరకు నెలరోజుల రంజాన్ ఉపవాస దీక్షలను ముస్లిం సోదరులందరూ భక్తిశ్రద్ధలతో జరిపారు. క్రమ శిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయిక పవిత్ర రంజాన్ ఈద్ నమాజులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో మసీద్ ముత్వల్లి (ప్రెసిడెంట్) ఎస్.కె. బాబ్జి (బాబురావు), సెక్రెటరీ ఎండి రబ్బాని బాయి, ఎస్.కె. ఇస్మాయిల్(శ్రీను), ఎం.పీ.టీ.సీ.- ఎస్కె దర్గా సాయిబు, ఎస్.కె రెహమాన్, మదీనా మల్లేష్, అలీ భాయి (బుజ్జి), అన్వర్, మసీద్ ఉపాధ్యక్షులు కన్నూరు పాలెం రెహమాన్, కమిటీ సభ్యులు ఎస్.కె రెహమాన్, ఎస్.కె అహ్మద్, అబ్దుల్ కబీర్, రబ్బాని, రహమతుల్లా తదితరులు పాల్గొన్నారు

# భక్తి శ్రద్ధలతో రంజాన్ పండుగ



మర్రిపాలెం, మేజర్ న్యూస్: నెల రోజులపాటు కఠోర ఉపవాస దీక్షలు ముగించుకొని సోమవారం ముస్లిం సోదరులు పవిత్ర రంజాన్ పండుగను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు ఆయా మసీదుల నుండి తక్బీర్ చదువుకుంటూ ఈద్గా వద్దకు చేరుకొని ఈద్-ఉల్-ఫితర్ (కుద్బ) నమాజ్ ను ఆచరించారు. నమాజ్ అనంతరం ముస్లిం సోదరులు ఒకరినొకరు అలింగణం చేసుకుంటూ ఈద్ ముబారక్ (పండుగ శుభాకాంక్షలు) తెలుపుకున్నారు. ఈ సందర్భంగా 53 వ వార్డు మర్రిపాలెం మజీద్ అల్బత, డా,, జాకీర్ హుస్సేన్ నగర్ మస్జిద్ అల్ ఖదీర్ ఈద్గాల వద్ద ముస్లిం సోదరులు పండుగ నమాజ్ ను ఆచారించారు. పలువురు రాజకీయ నాయకులు ముస్లిం సోదరులందరికీ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు

## శ్రీరామనవమి ఉత్సవాలకు శ్రీకారం



పాయకరావుపేట మార్చి 31 మేజర్ న్యూస్: పాల్తేరు గ్రామంలో శ్రీరామనవమి ఉత్సవాలకి సోమవారం పెళ్లిరాట వేసి అంకురార్పణ చేశారు. ఏప్రిల్ 6వ తేదీన సీతారాముల దివ్యకళ్యాణం నిర్వహించుటకు పురోహితులు నిశ్చయించారు. ఆలయ ధర్మకర్త ప్రముఖ హైకోర్టు న్యాయవాది దేవవరపు రాంబాబు మాధవి దంపతుల సారధ్యంలో గ్రామ పెద్దలు ఉత్సవ కమిటీ సభ్యుల సహకారంతో నిరవధికంగా కొనసాగుతున్న ఈ కార్యక్రమాలలో భాగంగా మార్చి 31వ తేదీ సోమవారం ఉత్సవాలకు అంకురార్పణ జరిగింది. ప్రతి ఏటా శ్రీరామనవమి పర్వదినాన నిర్వహించే సీతారాముల కళ్యాణ మహోత్సవాలలో భాగంగా శ్రీరామనవమి పర్వదినాన, ముందుగా సీతారాములకు కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.అనంతరం భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు వివరించారు.ఉత్సవాలలో భాగంగా స్వామి అమ్మవార్ల పల్లకి ఊరేగింపు ఉత్సవం సాయంత్రం చేపట్టనున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు మహిళలు యువతీ యువకులు హాజరై, హనుమత్ సమేత శ్రీ సీతారామ లక్ష్మణుల కృపకు పాత్రులు కాగలరని కోరారు.శ్రీ రామనవమి పర్వదినాన ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమాలు కేరళ బృందం వారిచే డ్రమ్స్ వివిధ సాంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్టు ఉత్సవ కమిటీ వారు తెలిపారు.భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి తరించాలని దివంగత దేవవరపు లోవరాజు కుమారుడు ఆలయ ధర్మకర్త హైకోర్టు న్యాయవాది దేవవరపు రాంబాబు వారి కుటుంబ సభ్యులు కోరారు.

## వైయస్సార్సీపి మండల పార్టీ అధ్యక్షులకు సన్మానం



ఆమదాలవలస, మార్చి 31, మేజర్ న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కొత్తగా నియామకం చేసిన ఆమదాలవలస నియోజకవర్గానికి చెందిన మండల పార్టీ అధ్యక్షులను నియోజకవర్గం ఇంచార్జ్ చింతాడ రవికుమార్ సోమవారం సన్మానించారు. పార్టీ పటిష్టత కోసం నిరంతరం శ్రమించాలని సూచించారు. పార్టీ సూచించిన ఆదేశాలను అమలు చేయాలన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం శ్రమించాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తల పాల్గొన్నారు.

## శ్రీరామ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నవమి వేడుకలు.



**లక్కవరపుకోట మార్చి 31 మేజర్ న్యూస్**

: లక్కవరపుకోట మండలం శ్రీరాంపురం గ్రామంలో గల ప్రముఖ సేవా సంస్థ శ్రీరామ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీరామనవమి వేడుకలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ట్రస్ట్ అధ్యక్షులు డాక్టర్ తెన్నేటి సుబ్బారావు, షెల్టర్ వడ్లమాని శేషావతారం, కార్యదర్శి వేదుల మధురవాణి, వ్యవస్థాపకులు, ప్రముఖ న్యాయవాది వేదుల సోమేశ్వరరావు వేడుకలను ప్రారంభించారు. ముందుగా శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి ఉత్సవ విగ్రహాలను గోమాతతో కలిసి గ్రామంలో భక్తుల కోలాహలం మధ్య ఊరేగించారు. ఆ తర్వాత ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త లక్కవరపుకోటకు చెందిన రాజు మాస్టారు పంచాంగ శ్రవణం చేసి రాశి ఫలాలను భక్తులకు వివరించారు. అనంతరం ఆచార్య కందాల కనకమహాలక్ష్మిచే రామాయణ బాలకాండ ప్రవచనం, తర్వాత కొలచిన కళ్యాణి భాగవతార్ చే శ్రీరామ కళ్యాణం హరికథ వంటి కార్యక్రమాలు భక్తి ప్రపత్తులతో సాగాయి. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ఉగాది నుండి ఏప్రిల్ 6 శ్రీరామనవమి వరకు గ్రామంలో ప్రతిరోజు ఆధ్యాత్మిక పౌరాణిక కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. నవమి నాడు శ్రీరాముని కళ్యాణం జరిపించి భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహిస్తామని తెలియజేశారు

## యువకుడు మృతి.



**సీతానగరం మార్చి 31 మేజర్ న్యూస్...**

మండలంలో సోమవారం నాడు లచ్చయ్యపేట పరిధిలో గుమ్మడివరం రైల్వే గేట్ సమీపంలో రైల్వే పట్టాలపై యువకుడు మృతి దేపీన్న స్థానికులు గుర్తించి రైల్వే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలం చేరుకున్న రైల్వే పోలీసులు పరిశీలించగా రైలు గుద్దడం వల్ల లేదా ఏదైనా రైలు నుండి జారిపడిపోయడం వల్ల కానీ తీవ్రమైన గాయాలు తగలడంతో సంఘటన స్థలంలో అక్కడక్కడే చనిపోయాడని ఈయన అరుణ్ బెహరా, ఒడిస్సా రాష్ట్రం గంజాం జిల్లాకు చెందిన వారిగా గుర్తించడం జరిగిందని ఈయన మృతదేహాన్ని విజయనగరం ప్రభుత్వ హాస్పిటల్కు తరలించడం జరిగిందని ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు .

# నీటి నాణ్యత ప్రమాణాల పరీక్షలను ఎప్పటికప్పుడు చేపట్టాలి

**పార్వతీపురం, మార్చి 31, మేజర్ న్యూస్ :**



జిల్లాలో నీటి నాణ్యత ప్రమాణాల పరీక్షలను ఎప్పటికప్పుడు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు సోమవారం సంబంధిత అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆరోగ్య శాఖ, ఆర్డబ్ల్యూఎస్ శాఖల పరిధిలో చేపడుతున్న నీటి నాణ్యత పరీక్షలు పక్కాగా ఉండాలని ఆయన స్పష్టం చేశారు. రెండు శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆయన ఆదేశించారు. వేసవి దృష్ట్యా నీటి నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలన్నారు. నీటి నాణ్యత ప్రమాణాల పరీక్షలకు సంబంధించి ఆర్డబ్ల్యూఎస్ పరిధిలో 14 రకాల టెస్టులను చేపట్టడం జరుగుతుందని, దీనిని ప్రతీ రోజు పర్యవేక్షణ చేయాలని ఆయన అన్నారు. ఇందుకు సంబంధించిన నివేదికలను సమర్పించాలని ఆయన ఆదేశించారు. అన్ని రకాల టెస్టులను చేపట్టాలని సూచించారు. ఈ పరీక్షల విషయమై క్షేత్రస్థాయిలో అధికారులు అవగాహన కలిగి ఉండాలన్నారు. బయోలాజికల్ కంటెంట్ , క్లోరిన్ లెవెల్ టెస్ట్ లను ఎలా చేపడుతున్నారని ప్రశ్నించారు. నీటి నాణ్యత పరీక్షలలో ఇప్పటిదాకా పాజిటివ్ నమోదు అంశాలను అడిగి తెలుసుకున్నారు. నీటి నాణ్యత ప్రమాణాలు సరిగా లేకపోతే ఏం చేయాలి అనే దానిపై దృష్టి సారించాలని ఆయన ఆదేశించారు. వేసవిలో కలుషితం అయ్యే అవకాశం ఉంటుందని, ప్రతి నిత్యం అప్రమత్తంగా ఉండాలని ఆయన స్పష్టం చేశారు. చలివేంద్రాలు ఏర్పాటు చేయాలివేసవి వేడిమి దృష్ట్యా చలివేంద్రాలు విస్తృతంగా ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ చెప్పారు. గ్రామ పంచాయతీ, మండల స్థాయిలో అవసరమగు అన్ని ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. ఆయా ప్రాంతాల్లో ఉన్న కార్యాలయాలు, సంస్థలు, సంఘాల సహకారం తీసుకోవాలని ఆయన చెప్పారు. మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. వేసవి వేడిమి దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలివేసవి వేడిమి పెరిగిందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అత్యవసర పనులు ఉంటే బయటకు రావాలని ఆయన అన్నారు. టోపీ, గొడుగు వంటి వస్తువులు నీడ కోసం వాడాలని ఆయన అన్నారు. తెల్లని వదులు దుస్తులు వేసుకోవడం మంచిదని ఆయన చెప్పారు. ఉపాధి హామీ ప్రదేశాల్లో సైతం నీడ ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. వేతనదారులకు నీరు అందుబాటులో ఉంచాలని ఆయన చెప్పారు. ఎండ ఎక్కువగా ఉన్న సమయంలో ఉపాధి హామీ పనులు చేపట్టకుండా సమయాల్లో మార్పులు చేసుకోవాలని ఆయన సూచించారు. ప్రతి ఒక్కరూ నీరు ఎక్కువగా తాగాలని, శరీరం డీ హైడ్రేషన్ కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. వడ దెబ్బ తగలకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్త వహించాలని ఆయన చెప్పారు. ఎక్కువ సేపు ఎండలో ఉండి అతి చల్లని పదార్థాలు తీసుకోవడం ఆరోగ్యానికి మంచిది కాదని ఆయన హితవు పలికారు. ఎండలో ఎక్కువ సేపు తిరిగి చల్లని నీటిని తలపై వేసుకోవడం వలన కూడా వడ దెబ్బ తగిలే అవకాశాలు ఉంటాయని ఆయన అన్నారు. రోజు రోజుకు పెరుగుతున్న వేడిమి దృష్ట్యా ప్రతి ఒక్కరూ అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరం మేరకు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుకోవడం, కొబ్బరి బొండాలు పానీయాలు తీసుకుని ఆరోగ్యం కాపాడుకోవాలని ఆయన కోరారు.

## మన్యంలో దాహం కేకలు.

### -పట్టించుకోని ఆర్ డబ్ల్యూ ఎస్ అధికార్లు:



**గుమ్మలక్ష్మీపురం, మార్చ్ 31:(మేజర్ న్యూస్).**

కురుపాం మండల%శీ%, తిత్తిరి పంచాయితీ, టొ%శీ%పలపాడు గ్రామంలో గత పది రోజులుగా మంచినీటి మోటర్ పాడవడంతో గ్రామంలో మంచినీటి సమస్యతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పంచాయతీలో ఉన్న నాయకులకు గాని, అధికారులకు నీటి సమస్య ఏర్పడిందని తెలియజేసినప్పటికీ వారు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. వేసవికాలం ప్రారంభంలోనే ఇలా నీటి సమస్య ఏర్పడడంతో మంచినీటి కోసం సుమారు రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న కమలగూడ గ్రామానికి గ్రామస్తులు వెళ్లి మంచి నీటిని తీసుకు వెళ్తున్నామని తెలిపారు.వేసవికాలం ప్రారంభం కావడంతో మంచినీటి కొరత ఎక్కడ ఏర్పడకూడదని, అటు కూటమి ప్రభుత్వం, ఇటు జిల్లా కలెక్టర్ పదేపదే అధికారులకు చెబుతున్నప్పటికీ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడంలేదని గ్రామస్తులు వాపోతున్నారు.ఇప్పటికైనా మంచినీటి కొరత లేకుండా మంచినీటి మోటర్ ను రిపేర్ చేసి తమ సమస్యను తీర్చాలని అటు నాయకులను,అధికారులను గ్రామస్తులు కోరుతున్నారు.

## రావుపల్లిలో చలివేంద్రం ప్రారంభం

### -ప్రారంభించిన టిడిపి నాయకులు బోను సత్యనారాయణ మాస్టారు-కార్యక్రమంలో పాల్గొన్న జనసేన కన్వీనర్ బోను శివ, గుంట్రేడ్డి సురేష్...



**గరుగుబిల్లి, మార్చి 31, మేజర్ న్యూస్:**

ప్రస్తుత వేసవి కాలంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం ఎంతో ఉపయోగమని తెలుగుదేశం నాయ కులు బోను సత్యనారాయణ నాయుడు మాస్టారు అన్నారు. మండల పరిధిలోని రావుపల్లి గ్రామం లో శనివారం పార్వతమ్మ పేరంటాల గుడి ఆవరణలో ఏర్పాటు చేసిన చలివేంద్రంను ప్రారంభించారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో టిడిపి నాయకులు సత్యనారాయణ నాయుడు మాట్లాడుతూ వేసవి కాలంలో ఏర్పాటు చేసిన చలివేంద్ర%శీ% జూన్ వరకు కొనసాగించడం జరుగు తుందన్నారు.ఈకార్యక్రమంలో మండల జనసేన పార్టీ అధ్యక్షులు బోను శివ, టిడిపి నాయకులు గుంట్రెడ్డి సురేష్, తదితరులు పాల్గొ న్నారు.

# కొవ్వాడకు క్రీడా మైదాన సౌరభం

## - కోట్ల సొంత నిధులతో మినీ స్టేడియం నిర్మాణ పనులు -యువతలో క్రీడా స్ఫూర్తిని నింపేందుకే మినీ స్టేడియం ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నట్లు చెబుతున్న కోట్ల



**పూసపాటిరేగ, మార్చి 31, మేజర్ న్యూస్ :**

గ్రామీణ ప్రాంతంలో ఉన్న యువత చెడు వ్యసనాలకు లోను కాకుండా వారిలో శారీరిక దారుద్యం పెంపొందించే విధంగా క్రీడా స్ఫూర్తి యువతలో కలిగించాలన్నది ఆ యువ నాయకుని ఆశయం. అందుకుగాను యువత క్రీడల్లో రాణించాలంటే అందుకు తగ్గ వనరులు కల్పించాలన్నది ఆ యువ నాయకుడి ఆశయం. ఆ యువ నాయకుడు తన ముందు ఆలోచనతో యువతను సన్మార్గంలో నడిపేందుకు తన సొంత సొమ్ముతో మినీ క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేయాలన్నది తన సంకల్పం. అదే ఆలోచనతో రెండు నెలల వ్యవధి లోనే మినీ క్రీడా ప్రాంగణ నిర్మాణ పనులు సాగిపోతున్నాయి. రాష్ట్రంలోనే ఆదర్శ క్రీడా ప్రాంగణంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారు ఆ యువ నాయకుడు మండలం కొవ్వాడ పంచాయతీ సర్పంచ్ కోట్ల రఘు.రఘు తండ్రి పరిస నాయుడు గతంలో సర్పంచ్ గా పనిచేసే సమయంలో కూడా ఉన్నత విద్యావంతుడైన రఘుకు పలు ఉద్యోగ అవకాశాలు వచ్చినప్పటికీ వాటన్నింటినీ పక్కన పెట్టి తన సొంత పంచాయతీని అభివృద్ధి చేసేందుకు హార్దిక నిధులు వెచ్చించి 2009లోనే ఇంటింటి కులాయిలను ఏర్పాటు చేయడంతో పాటు,స్మశానాలు వాటికి రహదారులను నిర్మించారు. తాజాగా సర్పంచ్ కోట్ల రఘుకు సమాజంలో యువత ప్రభావితం చేసే మత్తు పదార్థాలు, యువత పెడదారులు పట్టకుండా ఉండేందుకు ఏదో చేయాలన్న తపన ఆయన మదిలో మెదిలాడేది. అందుకుగాను క్రీడా మైదాన ప్రాంగణం నిర్మించి ఆ ప్రాంగణంలో సదుపాయాలను కల్పించడంతోపాటు వారికి కావలసిన క్రీడా పరికరాలు అందించడమే లక్ష్యం చేసుకొని సర్పంచి రఘు 1.20 ఎకరాల్లో క్రీడా ప్రాంగణానికి కొవ్వాడ గ్రామ నడిబొడ్డున జనవరి 26న మినీ స్టేడియం పనులకు రఘు శ్రీకారం చుట్టారు. ఆ స్థలం చిన్న చెరువు ఉన్నప్పటికీ ఆ స్థలం చుట్టుపక్కల 20 కుటుంబాలకు చెందిన వారు నివాసాలు ఉండేవారు.వారికి రఘు తన సొంత స్థలంలో స్థలాలను ఏర్పాటు చేసి ఆ స్థలం 20 అడుగుల లోతు ఉన్న చెరువును గ్రావెల్ తో యాంత్రికరణ పనులు చేపట్టి మైదాన ప్రాంతాన్ని చదువుని చేయించారు.మైదాన ప్రాంతంలో చుట్టూ పునాదులు తవ్వించి పునాదులతో కూడిన బీమ్ లతో బలిష్టమైన ప్రహరీ గోడలను కూడా పనులు ముగింపు దశకు చేరుకున్నాయి. వీటితో పాటు ప్రతి 20 అడుగులకు ప్రహరీ గోడను ఆనుకొని సిమెంట్ తో కూడిన సోపాలను ఏర్పాటు చేయడంతో పాటు క్రీడా ప్రాంక్ ను చుట్టూ విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసి సోలార్ దీపాలను ఏర్పాటు చేసే విధంగా మినీ క్రీడా ప్రాంగణాన్ని ముస్తాబు చేస్తున్నారు. అదే విధంగా క్రీడా ప్రాంగణంలో క్రీడాకారులు విశ్రాంతి తీసుకునేందుకు రెల్ల గడ్డితో కూడిన విశ్రాంతిభవంతుని కూడా ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఈ క్రీడా మైదాన ప్రాంగణానికి రూ.30 లక్షల వరకు వ్యయం అవుతుందని అంచనా వేసినప్పటికీ ఖర్చుకు వెనుకాడకుండా మినీ క్రీడా ప్రాంగణం తన మానస పుత్రికగా భావిస్తున్నారుకోట్ల రఘు. అన్ని రకాల క్రీడలను ఈ ప్రాంగణంలో సాధనం చేసి గ్రామీణ ప్రాంతంలో ఉండే యువత జిల్లా, రాష్ట్ర జాతీయ స్థాయిలో క్రీడా స్ఫూర్తిని తమ ప్రాంతానికి చెందినవారు రాణించాలన్నదే తన జీవిత ఆశయమని కోట్ల రఘు చెబుతున్నారు.



## బొబ్బిలి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ తెంటు ను కలిసిన నూతన ఏఎంసీ చైర్మన్ నర్సుపల్లి వెంకటనాయుడు:

**బొబ్బిలి,మార్చి 31: మేజర్ న్యూస్:**

రాష్ట్ర ప్రభుత్వం గత వారం ఏఎంసీ చైర్మన్లను నామినేట్ చేస్తూ ఉత్తర్వులు జారీచేసిన విషయం తెలిసిందే.బొబ్బిలి



వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ గా తెర్లాం మండలం టీడీపీ అధ్యక్షులు లిశ్రీ నర్సుపల్లి వెంకటనాయుడుని నియమించారు. ఈ మేరకు బుడా క్యాంపు కార్యాలయంలో గౌరవ బొబ్బిలి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ శ్రీ తెంటు లక్ష్మునాయుడు ని సోమవారం ఏఎంసీ చైర్మన్ శ్రీ నర్సుపల్లి వెంకటనాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నర్సుపల్లి వెంకటనాయుడు ని బొబ్బిలి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ తెంటు లక్ష్మునాయుడు దుశ్శాలువాతో సత్కరించారు. అనంతరం బొబ్బిలి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ శ్రీ తెంటు పైకి లక్ష్మునాయుడు ని ఏఎంసి చైర్మెన్ నర్సుపల్లి వెంకట నాయుడు గారు దుశ్శాలువాతో సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు పాల్గొన్నారు.

## వంశపారంపర్య వ్యాధులపై ఇంటింట సర్వే



**రామభద్రపురం, మేజర్ న్యూస్**

వంశపారంపర్య వ్యాధులపై ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నన్నారు. స్థానిక పీహెచ్సీ ఏఎన్ఎం.మహాలక్ష్మి ఆధ్వర్యంలో ఆశా వర్కర్లతో కలిసి మొబైల్లో ఎన్సీడీసీడీ యాప్ సహాయంతో ఇప్పటివరకు ఉన్న వ్యాధులు, వాటి తీవ్రత, వాడుతున్న మందులు వివరాలు ప్రశ్నావళి రూపంలో అడిగి నమోదు చేస్తున్నారు. వీటిని ఆ కుటుంబానికి సంబంధించిన అందరి వ్యక్తులకు నమోదు చేస్తున్నారు. ఆధార్తో లింక్ అయిన మొబైల్ నెంబరు నుంచి ఓటీపీ ద్వారా ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ కార్డులు జారీ చేసేందుకు ఇదే సర్వే ద్వారా సమాచారాలు సేకరిస్తున్నారు. ప్రజలంతా ఈ సర్వేకు సహకరించి వివరాలు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆశాలు జ్యోతి, స్రవంతి, చిన్నమ్మలు, సత్యవతి తదితరులు పాల్గొన్నార


## రంజాన్ తోపా పంపిణి చేసిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి చింతల రామకృష్ణ



**రామభద్రపురం మేజర్ న్యూస్**

రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదరులకు మన ప్రియతమ నాయకులు, గౌరవ బొబ్బిలి శాసనసభ్యులు శ్రీ బేబీ నాయన గారు రంజాన్ తోఫా మన రామభద్రపురం గ్రామానికి పంపిణీ చేయడం జరిగింది, ఆ రంజాన్ తోఫాను మన నాయకుడు చింతల రామకృష్ణ చేతుల మీదుగా మన గ్రామంలో గల ముస్లిం కుటుంబాలకు అందించడం జరిగింది . ఈ కార్యక్రమంలో మన గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు చింతల చిన్నమ్మ తల్లి తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా షాధిఖానాలో ప్రత్యేక ప్రార్థనలు:



**బొబ్బిలి మార్చి 31: మేజర్ న్యూస్:**

బొబ్బిలి లోని షాధిఖానాలో సోమవారం ముస్లిం సోదరులు ఘనంగా ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు.ఎంతో (భక్తి శ్రద్ధలతో)పవిత్ర దీక్షతో 30 రోజుల రంజాన్ నెల పూర్తి చేసుకొని పవిత్రమైన రంజాన్ నమాజ్ చదువుకొని షాదీఖానాలో ప్రత్యేక ప్రార్ధనలు జరిపించారు.ప్రతి ఒక్కరికి ??రంజాన్ ఈద్ ముబారక్ తెలుపుతూ....ముస్లిం సోదరులు అందరూ,కూడా ప్రత్యేక ఫోటో తీయించుకున్నారు.ఈ కార్యక్రమంలో పలువురు ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సనాతన ధర్మ పరిరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత

## డ్రీమ్ షెల్టర్స్ ఉగాది సంబరాలలో మాజీ ఎమ్మెల్సీ మాధవ్






**విశాఖపట్నం, మార్చి 30, మేజర్ న్యూస్ :**

సనాతన ధర్మ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని,మారుతున్న కాలంలో సంప్రదాయాలను కాపాడేందుకు డ్రీమ్ షెల్టర్స్ ఇన్ఫోమాటిక్స్ అధినేత కోలా రవి శంకర్ చేస్తున్న కృషి అభినందనీయమని మాజీ ఎమ్మెల్సీ మాధవ్ అన్నారు.డ్రీమ్ షెల్టర్స్ ఇన్ఫోమాటిక్స్ ఆధ్వర్యంలో డాబాగార్డెన్స్ లోని అల్లూరి విజ్ఞాన కేంద్రం లో ఆదివారం సాయంత్రం నిర్వహించిన ఉగాది సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమం లో గౌరవ అతిధి గా పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ మాధవ్ మాట్లాడుతూ దేశంలో సనాతన ధర్మం కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు.యాంత్రిక జీవనంతో మనిషి సనాతన ధర్మాన్ని పట్టించుకోవడం లేదన్నారు. సంప్రదాయాలను పాటిస్తూ గత పదేళ్లుగా ఉగాది సంబరాలు నిర్వహిస్తున్న డ్రీమ్ షెల్టర్స్ ఇన్ఫోమాటిక్స్ అధినేత కోలా రవి శంకర్ ను అభినందించారు. ఈ విశ్వ వసు నామ సంవత్సరం లో దేశ ప్రజలు, రాష్ట్ర ప్రజలు సుఖ శాంతులతో ఉండాలనీ ఆకాంక్షించారు.డ్రీమ్ షెల్టర్స్ ఇన్ఫోమాటిక్స్ అధినేత కోలా రవి శంకర్ మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ వ్యాపారం తో పాటు తమ సంస్థ అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నదని తెలిపారు. సాంస్కృతిక, కళా, సినీ రంగాలకు తమ సహాయ సహకారాలు అందిస్తున్న ట్లు వెల్లడించారు. నిజాయితీ తో తమ సంస్థ చేస్తున్న వ్యాపారానికి కస్టమర్లు అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ, సినీ డైరెక్టర్ యాదకుమార్, సినీ నటుడు రవి తేజ,ప్రముఖ లాయర్ అచ్యుతరామయ్య, ప్రముఖ స్టిల్ ఫోటోగ్రాఫర్ మారుతి, తదితరులు పాల్గొన్నారు. డ్రీమ్ షెల్టర్స్ ఇన్ఫోమాటిక్స్ ఆధ్వర్యంలో డాబాగార్డెన్స్ లోని అల్లూరి విజ్ఞాన కేంద్రం లో ఆదివారం సాయంత్రం నిర్వహించిన ఉగాది సంబరాలు అంబరాన్ని తాకాయి. పూర్తి సంప్రదాయ వాతావరణం లో వేడుకలు నిర్వహించారు. ఉగాదిని పురస్కరించుకుని పలువురిని సత్కరించారు. భరతనాట్యం, కూచిపూడి, కామెడీ స్కిట్స్, డ్యాన్స్ ప్రోగ్రాం లు ఆహుతులను అలరించాయి.

# అవయవదాతలకు మరణం లేదు

### మంత్రి కొండపల్లి శ్రీనివాస్




విజయనగరం బ్యూరో , మార్చి31, మేజర్ న్యూస్ :అవయవ దాతలకు మరణం ఉండదని,మరణించిన తర్వాత అవయవాలను అగ్నికి ఆహుతి చేయడం కంటే, బ్రెయిన్ డెడ్ అయిన తర్వాత వారి అవయవాలను అవసరమైన వారికి దానం చేస్తే మరి కొంతమందికి ప్రాణం పోసిన వారు అవుతారని రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు.జనవిజ్ఞాన వేదిక జిల్లా శాఖ ఆధ్వర్యంలో తల్లిదండ్రుల అభినందన సభ సోమవారం స్థానిక ఆఫీసర్స్ క్లబ్లో ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రమాదవశాత్తు లేదా ఇతర కారణాల రీత్యా ఎవరైనా మరణిస్తే వారి అవయవాలను దానం చేయడం వల్ల మరి కొంత మంది ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు. అవయవ దాతలను ఆదుకునేందుకు ప్రభుత్వం పరంగా చర్యలు తీసుకునేలా కృషి చేస్తానని తెలిపారు.విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు మాట్లాడుతూ అవయవాలు దానం చేయడం ఒక బృహత్తరమైన కార్యక్రమమని తెలిపారు.అవయవ దానం చేసేందుకు ప్రజలు ముందుకు రావాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. వెంకటరమణ ఆసుపత్రి అధినేత డాక్టర్ చిట్టి రమణారావు మాట్లాడుతూ అవయవదానాన్ని మించిన దానం లేదని,అవయవ దానం చేస్తే ఎంతోమంది ప్రాణాలు కాపాడువచ్చని అన్నారు.సావిత్రిబాయి పూలే ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్, అఖిలభారత అవయవదాతల సంఘ వ్యవస్థాపకురాలు డాక్టర్ గూడూరు సీతామహాలక్ష్మి మాట్లాడుతూ అవయవ దానం చేసే వారికి ప్రభుత్వం అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహిస్తుందని తెలిపారు. అదేవిధంగా అవయవదానం చేసే వారిని కుటుంబాలను ఆదుకునేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.అనంతరం అవయవ దానం చేసిన పాచిపెంట మండలం కొత్తవలస గ్రామానికి చెందిన లంకేనా సాయి, గంట్యాడ మండలం మురపాక గ్రామానికి చెందిన గండి సాయి పల్లవి తల్లిదండ్రులను ఈ సందర్భంగా సత్కరించారు.జనవిజ్ఞాన వేదిక జిల్లా,నగర అధ్యక్షులు ఎరుకొండ ఆనంద్,షిణగం శివాజీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక జాతీయ కార్యదర్శి డాక్టర్ ఎం.వి.ఆర్ కృష్ణాజి,జాతీయ నాయకులు గంట్రేటి లక్ష్మణరావు, గంట్రేటి అప్పలనాయుడు,జిల్లా కార్యదర్శి యు.శాంతి కుమారి, దప్పు శ్రీను,జెవివి నాయకులు కర్రి సత్యనారాయణ,రాజగోపాల్, షణ్ముఖరావు, సుంకర సూర్యనారాయణ,శీరాపు శ్రీను, డాక్టర్ పైల రమేష్,గెద్ద చిరంజీవిరావు తదితరులు పాల్గొన్నారు

# మంత్రి నారా లోకేష్ ని కలిసిన టిజేఎఫ్ ఫౌండర్ ఈశ్వర్ చౌదరి కోర్ టీం..

**సూర్య ప్రధానప్రతినిధి, విశాఖపట్నం**



విశాఖపట్నం వచ్చిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ మరియు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ని తెలుగు జర్నలిస్ట్స్ ఫోరం ఫౌండర్ ఈశ్వర్ చౌదరి మరియు కోర్ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు.. ఇ సందర్భంగా టిజేఎఫ్ ఫౌండర్ ఈశ్వర్ చౌదరి జర్నలిస్టు ఎదుర్కొంటున్న పలు సమస్యలు నారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్ళారు.. అర్హత కలిగిన వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయింపు మరియు 60 ఏళ్ళు దాటిన జర్నలిస్టులకు ప్రభుత్వం నుంచి పింఛను కోసం అక్రిడేషన్లు ఇలా పలు అంశాలు ఈశ్వర్ చౌదరి నారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్ళారు.. అదే విధంగా తెలుగు జర్నలిస్ట్స్ ఫోరం ఆధ్వర్యంలో జర్నలిస్టుల కోసం కార్యక్రమాలు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ టీజేఎఫ్ కోర్ టీం సభ్యులతో మాట్లాడుతూ ఖచ్చితంగా తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలు ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళ్ళి వాటిని పరిష్కరించించే దిశగా కృషి చేస్తానని తెలిపారు.. త్వరలో వచ్చి తనను కలవాల్సిందిగా నారా లోకేష్ చెప్పారు.. ఇ సందర్భంగా టిజేఎఫ్ ద్వారా జర్నలిస్టుల సంక్షేమానికి చేస్తున్న కార్యక్రమాలను లోకేష్ ప్రత్యేకంగా అభినందించారు.. ఇ కార్యక్రమంలో టిజేఎఫ్ ఫౌండర్ ఈశ్వర్ చౌదరి స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ భూపతి జార్జ్ విశాఖ జిల్లా టిజేఎఫ్ ప్రధాన కార్యదర్శి పీటర్ ప్రదీప్ పాల్గొన్నారు..

# విశాఖలో మంత్రి నారా లోకేష్ 60వ రోజు ప్రజాదర్బార్

- మంత్రి లోకేష్ ను కలిసి సమస్యలు విన్నవించిన ప్రజలు
- అర్జీల త్వరితగతిన పరిష్కారానికి మంత్రి హామీ

**సూర్య ప్రధాన ప్రతినిధి, విశాఖపట్నం:**



విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ తన రెండో రోజు పర్యటనలో సోమవారం ఉదయం విశాఖ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 60వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. వివిధ సమస్యలతో బాధపడుతున్న సామాన్య ప్రజానీకం నుంచి మంత్రి నారా లోకేష్ అర్జీలు స్వీకరించారు. కూటమి ప్రభుత్వం అందరికీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ లో కూడా ఇతర రాష్ట్రాల మాదిరిగా రెగ్యులరైజేషన్ కాకుండా ప్రత్యేక ఉపాధ్యాయుల నియామకాలను కేవలం డైరెక్ట్ రిక్రూట్ మెంట్(డీఎస్సీ నోటిఫికేషన్) పద్ధతిలో మాత్రమే భర్తీ చేయాలని ఆంధ్రప్రదేశ్ నిరుద్యోగ ప్రత్యేక ఉపాధ్యాయ సమాఖ్య ప్రతినిధులు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. సమైక్యాంధ్ర ఉద్యమ సమయంలో ఏపీఎస్ఆర్టీసీ నర్సీపట్నం డిపోలో కాంట్రాక్ట్ కార్మికుడిగా పనిచేస్తూ తన భర్త మరణించాడని, కాంట్రాక్ట్ కార్మికుల కుటుంబాలకు బ్రెడ్ విన్నర్ స్కీమ్ వర్తింపజేస్తామని 2013లో యూనియన్ తో జరిగిన అగ్రిమెంట అమలుచేయకపోవడంతో తమ కుటుంబం రోడ్డున పడిందని విశాఖకు చెందిన కె.రమాదేవి మంత్రి నారా లోకేష్ ను కలిసి ఆవేదన వ్యక్తం చేశారు. బ్రెడ్ విన్నర్ స్కీమ్ ను అమలుచేసి తమకు న్యాయం జరిగేలా చూడాలని విన్నవించారు. విశాఖ పెందుర్తి నియోజకవర్గం వేపగుంట జెడ్ పీహెచ్ స్కూల్ వెనుక ఉన్న ప్రభుత్వ స్థలాన్ని గత వైసీపీ ప్రభుత్వ అండతో కబ్జా చేసి భవనాలు నిర్మించారని, సదరు స్థలాన్ని కబ్జాదారుల నుంచి కాపాడాలని విశాఖకు చెందిన రేపర్తి రాజు విజ్ఞప్తి చేశారు. అధికారులకు పలుమార్లు ఫిర్యాదుచేసినప్పటికీ ఫలితం లేదని వాపోయారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, రెవెన్యూ డీటీగా పనిచేసి రిటైర్డ్ అయినప్పటికీ ఏఎస్ఆర్ జిల్లా సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఐటీడీఏలో పనిచేస్తూ వైసీపీకి అనుకూలంగా పనిచేస్తున్న టి.అప్పారావు, ఈశ్వర్ రావులను తొలగించి అర్హులను నియమించాలని పాడేరుకు చెందిన ఎన్.శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు. కార్పెంటర్ పనిచేసుకుంటూ జీవనం సాగిస్తున్న తాము విశాఖ పెందుర్తిలోని సుజాత నగర్ టీచర్స్ లేఅవుట్ లో 150 గజాల స్థలాన్ని కొనుగోలు చేశామని, అయితే సదరు స్థలాన్ని అబిత్ రాజు అనే వ్యక్తి దౌర్జన్యం చేసి ఆక్రమించారని ఆర్.లక్ష్మి మంత్రి నారా లోకేష్ ను కలిసి కన్నీటిపర్యంతమయ్యారు. అధికారులకు ఫిర్యాదుచేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కబ్జాదారుల నుంచి తమ స్థలాన్ని కాపాడాలని విన్నవించారు. ఇంజనీరింగ్ చదివిన తనకు ఉద్యోగ అవకాశం కల్పించాలని విశాఖపట్నానికి చెందిన కె.సౌజన్య విజ్ఞప్తి చేశారు. ఆయా అర్జీలను పరిశీలించి త్వరితగతిన పరిష్కారానికి కృషిచేస్తామని మంత్రి లోకేష్ హామీ ఇచ్చారు

# గోల గోవిందుడిది. ముడుపులు వడ్డీ కాసుల వాడివి.

## -తుమ్మితే ఊడిన ముక్కులా ఫీల్డ్ అసిస్టెంట్లు ఉద్యోగాలు.-ఒక పక్క వేసవి తాపం! మరో పక్క అధికారుల సెగ తో విల విల.-దిన దిన గండం దిక్కు తోచన పరిస్థితి.



మెరకముడిదాం మార్చి 31మేజర్ న్యూస్

మండలంలో ఫీల్డ్ అసిస్టెంట్లకు ఎదురవుతున్న దుస్థితి చూస్తుంటే "గోల గోవిందుడిది, ముడుపులు వడ్డీ కాసుల వాడివి" అనే చందంగా తయారైంది. వీరికి కష్టానికి తగ్గ ఫలితం లేదు. ఉద్యోగ భద్రత అసలే లేదు. దిన, దిన గండంగా, దిక్కు తోచని పరిస్థితిలో ఉద్యోగ విధులు నిర్వహిస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లు ను చూస్తుంటే "తుమ్మితే ఊడిపోయే ముక్కులా" వారి ఉద్యోగాలు కనిపిస్తున్నాయి. వేసవి కాలంలో ఉపాధి పనులు అంటే వారికి ప్రాణాలతో సలగాటమే. మండే ఎండలు ఒక వైపు తనిఖీలు పేరుతో అధికారులు తాకిడి యింకోవైపు, నిత్యం తమపై పనికొట్టుకుని చేస్తున్న వరుస ఫిర్యాదులతో ఫీల్డ్ అసిస్టెంట్లు మానసిక సంఘర్షణకు లోనవుతున్నారు. సొమ్మొకడిది, సోకొకడిది అన్నట్లు చీవాట్లు, ఛీత్కారాలు ఫీల్డ్ అసిస్టెంట్లుకు మిగిలాయి. ఫలితం మాత్రం తెర చాటున వేరొకరు పొందుతున్నారన్న ఆరోపణలు గుప్పుమంటున్నాయి. ఒక పక్క అధికారులతో ఒత్తిడి, మరో పక్క ఎండ తాపం, మరో పక్క వేతన దారులతో. వేగలేక ఎప్పుడు, ఎటునుంచి ఏ ఉపద్రవం ముంచుకు వస్తుందో తెలియక ఫీల్డ్ అసిస్టెంట్లు సతమతమవుతున్నారు. వెరసి వీరికి మిగిలేది గోవిందుడు గోలే. ముడుపులు మాత్రం వేరే విధంగా దారి మళ్ళి పోతున్నాయి. ముడుపులు ఎలా వెళ్తున్నాయి, ఎవరెవరికి వెళ్తున్నాయి అనేది తరువాత" వివరణాత్మక కథనం " లో చూద్దాం. ప్రస్తుతం ఫీల్డ్ అసిస్టెంట్లకు అనుభవిస్తున్న ఇబ్బందులు ఇన్నీ, అన్నీ కావు. అభివృద్ధిని పరుగులు పెట్టించడం కోసమో! ఆర్భాటం కోసమో గానీ, నిరంతర మీటింగులతో వారిని చావగొడుతున్నారు. తుమ్మినా తప్పే, దగ్గినా తప్పే అన్నట్లు ఫీల్డ్ అసిస్టెంట్లు వ్యవహారం రోజు, రోజుకూ తయారవుతోంది. దీనిని పర్యవేక్షించే అధికారి తో, ఉపాధి హామీ అధికారులు కూడా విభజించు - పాలించు కాన్సెప్టుతో వెళుతున్నట్లు ఆరోపణలు గుప్పుమంటున్నాయి ఇటీవల కాలంలో ఫీల్డ్ అసిస్టెంట్ లపై వచ్చిన ఫిర్యాదులపై ఉపాధి హామీ అధికారులు అవలంభించిన తీరు, వారు తీసుకున్న చర్యలే ఇందుకు ఉదాహరణగా చెప్పవచ్చు. ఒక్కో దగ్గర ఒక్కో విధంగా అదికారులు వ్యవహరించిన తీరుపై భాదితులు మండిపడుతున్నారు. ఇటీవల కాలంలో పిర్యాదులు మీద ఫిర్యాదులు వచ్చిన కారణంగా మండల ఫీల్డ్ అసిస్టెంట్లు కకా వికులం అవుతున్నారు. మండలంలో ప్రస్తుతం ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్ లో ఇద్దరు చనిపోయినట్లు బోగట్టా ! ఇక పోతే ఫిర్యాదులతో ఇదివరలో ఇద్దరు ఫీల్డ్ అసిస్టెంట్ల పై వేటుపడినట్లు తెలియవచ్చింది. వారి ఉద్యోగం హస్ కాకయింది. మరో ఫీల్డ్ అసిస్టెంట్ ఉద్యోగం ఊగిసిలాటలో ఉంది. మరో ఇద్దరు ఫీల్డ్ అసిస్టెంట్లు పై వేటుకు అధికారులు అస్త్ర శస్త్రాలు సంధిస్తున్నారు. ఈ పరిణామాలతో మండల ఫీల్డ్ అసిస్టెంట్ వ్యవస్థ లో అలజడి మొదలయ్యింది. ఒక పక్క ఉద్యోగ భద్రత లేక, మరోపక్క అధికారులు కలిసి రాక, ఎప్పుడు, ఏ క్షణాన ఏమి జరుగుతుందోనని బిక్కు బిక్కు మంటూ ఫీల్డ్ అసిస్టెంట్లు ఉద్యోగ జీవనం కొనసాగిస్తున్నారు. చూడాలి ముందు ముందు ఎలాంటి పరిణామాలు చోటు చేసుకుంటాయో వేచి చూద్దాం.

# అక్రమ కనెక్షన్లు అన్నీ తొలగించాలి

## -బాధిత రైతులు డిమాండ్. ఎ.ఈ కి ఫిర్యాదు.

మెరకముడిదాం మార్చి 31మేజర్ న్యూస్



మండలంలో ఉన్నటువంటి అక్రమ పంపుసెట్ల విద్యుత్ కనెక్షన్లన్నీ తొలగించాలని బాధిత రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఇటీవల ఒక గ్రామంలో విజిలెన్స్ అధికారులు దాడి చేయగా, అక్రమ విద్యుత్ కనెక్షన్ దారులు పట్టు పడ్డారు. అక్రమ విద్యుత్తు వాడుతున్నట్లు విజిలెన్స్ అధికారులు కొంత మందిపై కేసు నమోదు చేశారు. అయితే ఆ గ్రామంలో అక్రమ విద్యుత్ కనెక్షన్లు వాడుతున్న వారు 20 మంది వరకు ఉంటే 8 మందికే నోటీసులు ఇవ్వడం ఏమిటని బాధిత రైతులు ఏపీఈపీడీసీఎల్ ఏ.ఈ ని ప్రశ్నిస్తున్నారు. అక్రమ కనెక్షన్లు వాడుతున్న రైతు లందరికీ నోటీస్ ఇవ్వాలని వారు డిమాండ్ చేస్తున్నారు. అలాగే మండలంలో వందల సంఖ్యలో అక్రమ విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయని, వాటిని క్రమ బద్ధీకరణ చేసి విద్యుత్ చోరీని అరికట్టాలని పలువురు రైతులు ఏ ఈ దివాకర్ కు ఫిర్యాదు చేశారు.ఎపిఈపిడిసియల్ ఏ.ఈ దివాకర్ వివరణ:అక్రమ విద్యుత్ కనెక్షన్ పై మెరకముడిదాం ఏపీఈపీడీసీఎల్ ఏ ఈ దివాకర్ ను వివరణ కోరగా, ఎవరైనా రైతులు అక్రమంగా విద్యుత్ కనెక్షన్లు వాడి నట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. విజిలెన్స్ దాడిలో పట్టుబడిన అక్రమ కనెక్షన్ దారులు అందరికీ నోటీసులు ఇస్తామన్నారు. అలాగే అగ్రికల్చర్ ఫీడరులో రైతులకు కరెంటు ఇవ్వడానికి కొత్త స్కీమును పెడుతున్న కారణంగా రెగ్యులైజేషన్ చేయడానికి కొంత సమయం పడుతుందన్నారు. ఎవరైనా రైతులు ముందుకు వచ్చి సొంత ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేయమంటే వారి కనెక్షన్ రెగ్యులైజేషన్ చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు

# గ్రామస్థాయిలో మానవహక్కులపై అవగాహన

## -మానవహక్కుల సంఘం నేషనల్ చైర్మన్ రాజాన ప్రసాదరావు



రామభద్రపురం మేజర్ న్యూస్

గ్రామస్థాయిలో మానవహక్కులపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమం చేపట్టనున్నట్టు మానవహక్కుల సంఘం నేషనల్ చర్మన్ రాజాన ప్రసాదరావు తెలిపారు. మండల పరిధిలోని ఆరికతోట గ్రామంలో సోమవారం ఆయన విలేఖర్లతో మాట్లాడారు. ఈ నెల 10వ తేదీ నుంచి ఈ కార్యక్రమం అమలు చేయనున్నామని తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వ పథకాలపై అవగాహనా పథకాలు అందని వారిని గుర్తించి వారి సమస్యలను అధికారులు, ఎమ్మెల్యేల దృష్టికి తీసుక వెళ్లడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. అలాగే మానవహక్కులకు భంగం కలిగితే వెంటనే ఫిర్యాదులు స్వీకరించి వారికి న్యాయం జరిగేంత వరకు తమ సభ్యులు పోరాడతారని అన్నారు. పార్టీలకు, కులమతాలకు అతీతంగా పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపట్టడానికి మానవహక్కుల సంఘం నిరంతరం కృషి చేస్తుందన్నారు. ప్రజలకు ఎట ఎవంటి సమస్యలు వచ్చినా తమ సంఘం దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మానవహక్కుల సంఘం జిల్లా ప్రెసిడెంట్ ఎస్. అచ్చిరెడ్డి, ఏపీ స్టేట్ ఇన్వెస్టషన్ ఆఫీసర్ రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి పైడినాయుడు, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ రమేష్, జిల్లా ఇన్వెస్టేషన్ ఆఫీసర్ కిషోర్, మండల మానవహక్కుల సంఘం అధ్యక్ష డు కనకల ధర్మారావు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాలకు విద్యార్థులు, యువత దూరంగా ఉండాలి

## -బుదరాయవలస ఎస్ ఐ లోకేష్ కుమార్ పిలుపు.

మెరకముడిదాం మార్చి 31 మేజర్ న్యూస్ .



మాదక ద్రవ్యాలు కు, మత్తు పదార్థాల కు విద్యార్థులు, యువత దూరంగా ఉండాలని బుదరాయవలస సబ్ ఇన్స్పెక్టర్ జె.లోకేష్ కుమార్ పిలుపు నిచ్చారు .జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశాలతో మెరకముడిదాం మండలంలో వివిధ ప్రాంతాల్లో "సంకల్పం సంకల్ప రథం" నిలిపి, మాదక ద్రవ్యాల వాడకం వలన అనర్థాలను వివరిస్తూ, లఘు చిత్రాలను, వీడియోలను ప్రదర్శించి, మత్తు, మాదక ద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని ఎస్సై లోకేష్ కుమార్ పిలుపు నిచ్చారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల విద్యార్థులు భవిష్యత్తు ఏ విధంగా నాశనం అవుతుంది, సరదాగా ప్రారంభించిన అలవాట్లు విద్యార్థుల భవిష్యత్తుపై ఏవిధంగా ఏ విదంగా చెడు ప్రభావాన్ని చూపిస్థాయి అన్న విషయాలను విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో వివరించారు. మాదక ద్రవ్యాల అలవాటుకు స్నేహితుల ప్రోద్బలం, ఒత్తిడి, ఉత్సుకత వంటి కారణాలతో యువత మాదక ద్రవ్యాలకు అలవాటు పడుతున్నారన్నారు. మత్తు, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల విచక్షణ కోల్పోయి చెడు వ్యసనాలకు బానిసలుగా మారుతున్నారన్నారని ఎస్సై లోకేష్ కుమార్ అన్నారు. మాదక ద్రవ్యాలకు అలవాటు పడిన వారు వాటిని కొనుగోలు చేసేందుకు దొంగతనాలుకు పాల్పడి, దురదృష్టవశాత్తు చట్టం ముందు దోషులుగా మారుతున్నారన్నారు. విద్యార్థులు, యువత విద్య పైనే దృష్టి పెట్టాలని చక్కని లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని ఉన్నత స్థాయికి చేరుకునేందుకు తమ సమయాన్ని వినియోగించుకోవాలని సూచించారు. సోషల్ మీడియా, సెల్ ఫోన్ లకు అలవాటు పడి విలువైన సమయాన్ని పాడు చేసుకోవద్దని, ఇంటర్నెట్ ను మంచి విషయాలు తెలుసుకునేందుకు మాత్రమే వినియోగించుకోవాలని యువతకు, విద్యార్థులకు ఎస్సై లోకేశ్ కుమార్ పిలుపునిచ్చారు.

## జనసేన పార్టీ నగర కార్యాలయం లో జనసేన కార్పొరేటర్లు తో సమావేశమైన పీఏసీ చైర్మన్, మంత్రి నాదెండ్ల మనోహర్



**మార్చి 31 , మేజర్ న్యూస్**

మేయర్,డిప్యూటీ మేయర్ల అవిశ్వాస తీర్మానం అంశం పై చర్చ -11 మంది జనసేన కార్పొరేటర్లు నిర్దిష్ట ప్రమాణం పాటించాలి - పార్టీ అధినేత డిప్యూటీ సీఎం పవన్ కల్యాన్ మాటే శిరోధార్యంక్యాంప్ రాజకీయలాంటి సంస్కృతి జనసేన కు లేదుత్వరలోనే అమరావతి లో అధినేత పవన్ కళ్యాణ్ తో కార్పొరేటర్లు భేటి ఏర్పాటు చేస్తామన్న నాదెండ్ల మనోహర్

## ఉక్కు కు ఉజ్వల భవిష్యత్ : హెచ్ ఓ డి సైబాల్ సేన్



**గాజువాక, మార్చి 31 , మేజర్ న్యూస్**

విశాఖ స్టీల్ ప్లాంట్ కు ఉజ్వల భవిష్యత్ ఉందని , కర్మాగారం ప్రగతికి ఉద్యోగులు ,కాంట్రాక్ట్ కార్మికులు మరింత అంకిత భావంతో పని చేయాలని ఎం ఎం ఎస్ ఎం హెచ్ ఓ డి సైబాల్ సేన్ సూచింగారు . మూడు దశాబ్దాలకు పైగా విశాఖ ఉక్కు కర్మాగారం లో విధులు నిర్వహించి ఎం ఎం ఎస్ ఎం హెచ్ ఓ డి గా ఉద్యోగ విరమణ చేసిన సైబాల్ సేన్ ను ఉద్యోగులు ,కాంట్రాక్ట్ కార్మికులు సోమ వారం జ్ఞాపిక , శాలువా , బొకే లతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు ,కార్మికులు మరింత అంకిత భావంతో పని చేసే ఉక్కు ప్రగతికి కృషి చేయాలని పిలుపు నిచ్చారు . ఉక్కు లో స్వచ్ఛంద ఉద్యోగ విరమణ డి.జి ఎం ( ఆపరేషన్ ) సి. హెచ్ కృష్ణ ప్రసాద్ ను ఉద్యోగులు , కాంట్రాక్ట్ కార్మికులు జ్ఞాపిక , శాలువా , బొకే లతో సత్కరించారు . అనంతరం కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ఉక్కు ఉత్పత్తి లో ఎం ఏం ఎస్ ఎం విభాగం కీలక మని , ఈ విభాగం కార్మికులు కష్టించి పని చేయడం వల్లే ఉక్కు కర్మాగారం లో మంచి పేరుందని అన్నారు . క్యాసెట్ ప్రిపరేషన్ కాంట్రాక్ట్ కార్మికులు కలెక్టివ్ గా కార్యక్రమం నిర్వహించగా అధికారులు సి.పి నాయుడు , శ్యామల రావు ప్రసంగించారు . ఇంకా ఈ కార్యక్రమంలో ఉద్యోగులు ,కాంట్రాక్ట్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# పారంభానికి నోచుకోని కొయ్యూరు సచివాలయం

**కొయ్యూరు మార్చ్ 31మేజర్ న్యూస్ :**

గిరిజన ప్రాంతాలలో రాజకీయ నాయకులు, కాంట్రాక్టర్లు, ఇంజనీరింగ్ సిబ్బంది కుమ్మక్కై ప్రభుత్వ ఆశయాలను తుంగలో తొక్కుతున్నారు. ప్రభుత్వ సొమ్ము కోట్ల రూపాయలు దుర్వినియోగం చేస్తున్నారు అనడానికి నిదర్శనం మధ్యంతరంగా నిలిచిపోయిన కొయ్యూరు పంచాయతీ సచివాలయ భావన నిర్మాణ పనులు . అప్పటి వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సచివాలయ భవణ నిర్మాణ పనులు మండల కేంద్రం కొయ్యూరు, రాజేంద్రపాలెం పంచాయతీలలో నేటికీ పూర్తి కాకపోవడం గమనార్హం. కాంట్రాక్టర్, రాజకీయ నాయకులు, ఇంజనీరింగ్ సిబ్బంది అవినీతి కారణంగా నిర్మాణ పనులు నిలుపుదల అయ్యాయని పలువురు భావిస్తున్నారు. మైదాన ప్రాంతాల నుండి వలస వచ్చి, మన్యంలో మకాం వేసిన రమేష్ అనే కాంట్రాక్టర్ కు 45 లక్షల నిర్మాణ నిధులు మంజూరు చేసిన కొయ్యూరు సచివాలయ భవన నిర్మాణ పనులు అప్పటి నాయకులు అప్పచెప్పారు. ఐదు సంవత్సరాల వ్యవధిలో కాంట్రాక్టర్ భవన నిర్మాణ పనులు కొంతవరకు చేశారు. కొంతమంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుల అండదండలతో పనికి మించి సొమ్ము బిల్లును ఇంజనీరింగ్ అధికారులతో చేయించుకొని, భవన నిర్మాణ పని మధ్యంతరంగా నిలుపుదల చేశారని గ్రామస్తుల అభిప్రాయం. అయితే కాంట్రాక్టర్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, సంబంధిత ఇంజనీరింగ్ సిబ్బంది కుమ్మక్కై నిధులు స్వాహా చేసి భవన నిర్మాణ పనులు మధ్యంతరంగా నిలుపుదల చేశారని పలువురు నేరుగా ఆరోపిస్తున్నప్పటికీ,సంబంధిత అధికారులు గానీ, రాజకీయ నాయకులు గాని సంవత్సరాలు తరబడి పట్టించుకోకపోవడం శోచనీయం. అలాగే రాజేంద్రపాలెం పంచాయతీ సచివాలయ భవనం పనులు చివరి దశలో నిలుపుదల చేశారు. ఈ పరిస్థితులలో కొయ్యూరు, రాజేంద్రపాలెం సచివాలయ సిబ్బంది పురాతన భవణాలలో విధులు నిర్వహిస్తూ పలు ఇబ్బందులకు గురవుతున్నారు.





## లోకేష్ స్వాగతం పలకడానికి తరలి వెళ్లిన టీడీపీ శ్రేణులు

**గాజువాక, మార్చి 31, మేజర్ న్యూస్**

విశాఖపట్నం నుంచి పాత గాజువాక మీదుగా అనకాపల్లి వెళ్తున్న తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువ నాయకులు , విద్యా ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కు స్వాగతం పలకడానికి 75వ వార్డు టిడిపి శ్రేణులు ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. సోమవారం నాడు అనకాపల్లి జిల్లాలో పర్యటనకు వెళ్తున్న రాష్ట్ర విద్యాశాఖ, ఐటీ మంత్రి నారా లోకేష్ కు స్వాగతం పలికేందుకు 75వ వార్డ్ కార్పొరేటర్ జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ పులి లక్ష్మిబాయి సూచనలతో విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ టీడీపీ ఉపాధ్యక్షులు పులి వెంకట రమణారెడ్డి ఆధ్వర్యములో 75వ వార్డు టీడీపీ శ్రేణులు వార్డు తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుంచి ర్యాలీ గా బయలుదేరి వెళ్ళారు. ఈ కార్యక్రమంలో నమ్మి అప్పారావు, ములకలపల్లి పెంటయ్య, దొమ్మేటి పెరుమాల్,మొల్లి అప్పల నాయుడు, పులి శ్రీరామ రెడ్డి, మొల్లి రమణ, నీలాపు అప్పల రెడ్డి మొల్లి అప్పారావు, పులి చిన పెంటయ్య రెడ్డి, టేకేటి అప్పారావు, దొమ్మేటి నాగరాజు, మొల్లి అప్పారావు,టేకేటి పెంటయ్య, యంపాడ అప్పల రెడ్డి,మొల్లి రమణ(అక్తర్),దొమ్మేటి సోము నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ నూకాలమ్మ అమ్మవారి హుండీ లెక్కింపు



**భీమునిపట్నం, మార్చి 31, మేజర్ న్యూస్ :** స్థానిక భీమిలి గ్రామ దేవత శ్రీ నూకాలమ్మ అమ్మవారి హుండీ లెక్కింపు గుడి ఆవరణలో దేవాదాయశాఖ ఈవో మురళీమోహన్ రావు, ఇన్స్పెక్టర్ శ్రీధర్, ఆలయ పూజారి సత్య రాజు, 2025 ఉత్సవ కమిటీ అధ్యక్షులు అల్లిపల్లి వేణు బాబు, కార్యదర్శి ఎచ్చెర్ల హరి, కోశాధికారి పిన్నింటి ఎర్రయ్య రెడ్డి, ఆర్గనైజనింగ్ సెక్రెటరీ పాసి వినోద్ కుమార్, కో ఆర్డినేటర్ జి.సన్యాసి రావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గత ఏడాది కంటే ఈ ఏడాది రూ. 2,21,106 ఆదాయం అధికంగా వచ్చినట్లు చెప్పారు. గత ఏడాది పూజా టిక్కెట్లు ద్వారా రూ. 5,88,300 ఆదాయం రాగా, ఈ ఏడాది పూజా టిక్కెట్లు ద్వారా రూ. 6,91,730 ఆదాయం వచ్చినట్లు చెప్పారు. అదే విధంగా గత ఏడాది హుండీల ద్వారా రూ. 4,81,33ఆదాయం రాగా, ఈ ఏడాది హుండీల ద్వారా రూ. 5,99,012 ఆదాయం వచ్చిందనీ తెలిపారు. గత ఏడాది పూజా టిక్కెట్లు,హుండీల ద్వారా వచ్చిన ఆదాయం రూ. 10,69,636 కాగా ఈ ఏడాది రూ. 12,90,742 ఆదాయం వచ్చిందనీ తెలిపారు.గత ఏడాది తో చూసుకుంటే ఈ ఏడాది అధికంగా రూ. 2,21,106 వచ్చిందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు గంటా నూకరాజు, కమిటీ సభ్యులు వాసుపల్లి కొండబాబు ,అల్లిపిల్లి నర్సింగరావు, మైలపల్లి లక్ష్మణ రావు, చురుకల రమణ, కె అప్పన్న, ఎం సంజీవ్, కె కామేష్ తదితరులు పాల్గొన్నారు.

## బొబ్బిలి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మెన్ తెంటు ను కలిసిన నూతన ఏఎంసీ చైర్మన్ నర్సుపల్లి వెంకటనాయుడు:

**బొబ్బిలి,మార్చి 31: మేజర్ న్యూస్:**

రాష్ట్ర ప్రభుత్వం గత వారం ఏఎంసీ చైర్మన్లను నామినేట్ చేస్తూ ఉత్తర్వులు జారీచేసిన విషయం తెలిసిందే.బొబ్బిలి



వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ గా తెర్లాం మండలం టీడీపీ అధ్యక్షులు లిశ్రీ నర్సుపల్లి వెంకటనాయుడుని నియమించారు. ఈ మేరకు బుడా క్యాంపు కార్యాలయంలో గౌరవ బొబ్బిలి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ శ్రీ తెంటు లక్ష్మునాయుడు ని సోమవారం ఏఎంసీ చైర్మన్ శ్రీ నర్సుపల్లి వెంకటనాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నర్సుపల్లి వెంకటనాయుడు ని బొబ్బిలి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ తెంటు లక్ష్మునాయుడు దుశ్శాలువాతో సత్కరించారు. అనంతరం బొబ్బిలి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ శ్రీ తెంటు పైకి లక్ష్మునాయుడు ని ఏఎంసి చైర్మెన్ నర్సుపల్లి వెంకట నాయుడు గారు దుశ్శాలువాతో సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు పాల్గొన్నారు.

## వంశపారంపర్య వ్యాధులపై ఇంటింట సర్వే



**రామభద్రపురం, మేజర్ న్యూస్**

వంశపారంపర్య వ్యాధులపై ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నన్నారు. స్థానిక పీహెచ్సీ ఏఎన్ఎం.మహాలక్ష్మి ఆధ్వర్యంలో ఆశా వర్కర్లతో కలిసి మొబైల్లో ఎన్సీడీసీడీ యాప్ సహాయంతో ఇప్పటివరకు ఉన్న వ్యాధులు, వాటి తీవ్రత, వాడుతున్న మందులు వివరాలు ప్రశ్నావళి రూపంలో అడిగి నమోదు చేస్తున్నారు. వీటిని ఆ కుటుంబానికి సంబంధించిన అందరి వ్యక్తులకు నమోదు చేస్తున్నారు. ఆధార్తో లింక్ అయిన మొబైల్ నెంబరు నుంచి ఓటీపీ ద్వారా ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ కార్డులు జారీ చేసేందుకు ఇదే సర్వే ద్వారా సమాచారాలు సేకరిస్తున్నారు. ప్రజలంతా ఈ సర్వేకు సహకరించి వివరాలు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆశాలు జ్యోతి, స్రవంతి, చిన్నమ్మలు, సత్యవతి తదితరులు పాల్గొన్నార

# కొవ్వాడకు క్రీడా మైదాన సౌరభం

### - కోట్ల సొంత నిధులతో మినీ స్టేడియం నిర్మాణ పనులు -యువతలో క్రీడా స్ఫూర్తిని నింపేందుకే మినీ స్టేడియం ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నట్లు చెబుతున్న కోట్ల



**పూసపాటిరేగ, మార్చి 31, మేజర్ న్యూస్ :**

గ్రామీణ ప్రాంతంలో ఉన్న యువత చెడు వ్యసనాలకు లోను కాకుండా వారిలో శారీరిక దారుద్యం పెంపొందించే విధంగా క్రీడా స్ఫూర్తి యువతలో కలిగించాలన్నది ఆ యువ నాయకుని ఆశయం. అందుకుగాను యువత క్రీడల్లో రాణించాలంటే అందుకు తగ్గ వనరులు కల్పించాలన్నది ఆ యువ నాయకుడి ఆశయం. ఆ యువ నాయకుడు తన ముందు ఆలోచనతో యువతను సన్మార్గంలో నడిపేందుకు తన సొంత సొమ్ముతో మినీ క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేయాలన్నది తన సంకల్పం. అదే ఆలోచనతో రెండు నెలల వ్యవధి లోనే మినీ క్రీడా ప్రాంగణ నిర్మాణ పనులు సాగిపోతున్నాయి. రాష్ట్రంలోనే ఆదర్శ క్రీడా ప్రాంగణంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారు ఆ యువ నాయకుడు మండలం కొవ్వాడ పంచాయతీ సర్పంచ్ కోట్ల రఘు.రఘు తండ్రి పరిస నాయుడు గతంలో సర్పంచ్ గా పనిచేసే సమయంలో కూడా ఉన్నత విద్యావంతుడైన రఘుకు పలు ఉద్యోగ అవకాశాలు వచ్చినప్పటికీ వాటన్నింటినీ పక్కన పెట్టి తన సొంత పంచాయతీని అభివృద్ధి చేసేందుకు హార్దిక నిధులు వెచ్చించి 2009లోనే ఇంటింటి కులాయిలను ఏర్పాటు చేయడంతో పాటు,స్మశానాలు వాటికి రహదారులను నిర్మించారు. తాజాగా సర్పంచ్ కోట్ల రఘుకు సమాజంలో యువత ప్రభావితం చేసే మత్తు పదార్థాలు, యువత పెడదారులు పట్టకుండా ఉండేందుకు ఏదో చేయాలన్న తపన ఆయన మదిలో మెదిలాడేది. అందుకుగాను క్రీడా మైదాన ప్రాంగణం నిర్మించి ఆ ప్రాంగణంలో సదుపాయాలను కల్పించడంతోపాటు వారికి కావలసిన క్రీడా పరికరాలు అందించడమే లక్ష్యం చేసుకొని సర్పంచి రఘు 1.20 ఎకరాల్లో క్రీడా ప్రాంగణానికి కొవ్వాడ గ్రామ నడిబొడ్డున జనవరి 26న మినీ స్టేడియం పనులకు రఘు శ్రీకారం చుట్టారు. ఆ స్థలం చిన్న చెరువు ఉన్నప్పటికీ ఆ స్థలం చుట్టుపక్కల 20 కుటుంబాలకు చెందిన వారు నివాసాలు ఉండేవారు.వారికి రఘు తన సొంత స్థలంలో స్థలాలను ఏర్పాటు చేసి ఆ స్థలం 20 అడుగుల లోతు ఉన్న చెరువును గ్రావెల్ తో యాంత్రికరణ పనులు చేపట్టి మైదాన ప్రాంతాన్ని చదువుని చేయించారు.మైదాన ప్రాంతంలో చుట్టూ పునాదులు తవ్వించి పునాదులతో కూడిన బీమ్ లతో బలిష్టమైన ప్రహరీ గోడలను కూడా పనులు ముగింపు దశకు చేరుకున్నాయి. వీటితో పాటు ప్రతి 20 అడుగులకు ప్రహరీ గోడను ఆనుకొని సిమెంట్ తో కూడిన సోపాలను ఏర్పాటు చేయడంతో పాటు క్రీడా ప్రాంక్ ను చుట్టూ విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసి సోలార్ దీపాలను ఏర్పాటు చేసే విధంగా మినీ క్రీడా ప్రాంగణాన్ని ముస్తాబు చేస్తున్నారు. అదే విధంగా క్రీడా ప్రాంగణంలో క్రీడాకారులు విశ్రాంతి తీసుకునేందుకు రెల్ల గడ్డితో కూడిన విశ్రాంతిభవంతుని కూడా ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఈ క్రీడా మైదాన ప్రాంగణానికి రూ.30 లక్షల వరకు వ్యయం అవుతుందని అంచనా వేసినప్పటికీ ఖర్చుకు వెనుకాడకుండా మినీ క్రీడా ప్రాంగణం తన మానస పుత్రికగా భావిస్తున్నారుకోట్ల రఘు. అన్ని రకాల క్రీడలను ఈ ప్రాంగణంలో సాధనం చేసి గ్రామీణ ప్రాంతంలో ఉండే యువత జిల్లా, రాష్ట్ర జాతీయ స్థాయిలో క్రీడా స్ఫూర్తిని తమ ప్రాంతానికి చెందినవారు రాణించాలన్నదే తన జీవిత ఆశయమని కోట్ల రఘు చెబుతున్నారు.



## రంజాన్ తోపా పంపిణి చేసిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి చింతల రామకృష్ణ



**రామభద్రపురం మేజర్ న్యూస్**

రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదరులకు మన ప్రియతమ నాయకులు, గౌరవ బొబ్బిలి శాసనసభ్యులు శ్రీ బేబీ నాయన గారు రంజాన్ తోఫా మన రామభద్రపురం గ్రామానికి పంపిణీ చేయడం జరిగింది, ఆ రంజాన్ తోఫాను మన నాయకుడు చింతల రామకృష్ణ చేతుల మీదుగా మన గ్రామంలో గల ముస్లిం కుటుంబాలకు అందించడం జరిగింది . ఈ కార్యక్రమంలో మన గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు చింతల చిన్నమ్మ తల్లి తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా షాధిఖానాలో ప్రత్యేక ప్రార్ధనలు:



**బొబ్బిలి మార్చి 31: మేజర్ న్యూస్:**

బొబ్బిలి లోని షాధిఖానాలో సోమవారం ముస్లిం సోదరులు ఘనంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఎంతో (భక్తి శ్రద్ధలతో)పవిత్ర దీక్షతో 30 రోజుల రంజాన్ నెల పూర్తి చేసుకొని పవిత్రమైన రంజాన్ నమాజ్ చదువుకొని షాదీఖానాలో ప్రత్యేక ప్రార్థనలు జరిపించారు.ప్రతి ఒక్కరికి ??రంజాన్ ఈద్ ముబారక్ తెలుపుతూ....ముస్లిం సోదరులు అందరూ,కూడా ప్రత్యేక ఫోటో తీయించుకున్నారు.ఈ కార్యక్రమంలో పలువురు ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గోల గోవిందుడిది. ముడుపులు వడ్డీ కాసుల వాడివి.

## -తుమ్మితే ఊడిన ముక్కులా ఫీల్డ్ అసిస్టెంట్లు ఉద్యోగాలు.-ఒక పక్క వేసవి తాపం! మరో పక్క అధికారుల సెగ తో విల విల.-దిన దిన గండం దిక్కు తోచన పరిస్థితి.



**మెరకముడిదాం మార్చి 31మేజర్ న్యూస్**

మండలంలో ఫీల్డ్ అసిస్టెంట్లకు ఎదురవుతున్న దుస్థితి చూస్తుంటే "గోల గోవిందుడిది, ముడుపులు వడ్డీ కాసుల వాడివి" అనే చందంగా తయారైంది. వీరికి కష్టానికి తగ్గ ఫలితం లేదు. ఉద్యోగ భద్రత అసలే లేదు. దిన, దిన గండంగా, దిక్కు తోచని పరిస్థితిలో ఉద్యోగ విధులు నిర్వహిస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లు ను చూస్తుంటే "తుమ్మితే ఊడిపోయే ముక్కులా" వారి ఉద్యోగాలు కనిపిస్తున్నాయి. వేసవి కాలంలో ఉపాధి పనులు అంటే వారికి ప్రాణాలతో సలగాటమే. మండే ఎండలు ఒక వైపు తనిఖీలు పేరుతో అధికారులు తాకిడి యింకోవైపు, నిత్యం తమపై పనికొట్టుకుని చేస్తున్న వరుస ఫిర్యాదులతో ఫీల్డ్ అసిస్టెంట్లు మానసిక సంఘర్షణకు లోనవుతున్నారు. సొమ్మొకడిది, సోకొకడిది అన్నట్లు చీవాట్లు, ఛీత్కారాలు ఫీల్డ్ అసిస్టెంట్లుకు మిగిలాయి. ఫలితం మాత్రం తెర చాటున వేరొకరు పొందుతున్నారన్న ఆరోపణలు గుప్పుమంటున్నాయి. ఒక పక్క అధికారులతో ఒత్తిడి, మరో పక్క ఎండ తాపం, మరో పక్క వేతన దారులతో. వేగలేక ఎప్పుడు, ఎటునుంచి ఏ ఉపద్రవం ముంచుకు వస్తుందో తెలియక ఫీల్డ్ అసిస్టెంట్లు సతమతమవుతున్నారు. వెరసి వీరికి మిగిలేది గోవిందుడు గోలే. ముడుపులు మాత్రం వేరే విధంగా దారి మళ్లి పోతున్నాయి. ముడుపులు ఎలా వెళ్తున్నాయి, ఎవరెవరికి వెళ్తున్నాయి అనేది తరువాత" వివరణాత్మక కథనం " లో చూద్దాం. ప్రస్తుతం ఫీల్డ్ అసిస్టెంట్లకు అనుభవిస్తున్న ఇబ్బందులు ఇన్నీ, అన్నీ కావు. అభివృద్ధిని పరుగులు పెట్టించడం కోసమో! ఆర్భాటం కోసమో గానీ, నిరంతర మీటింగులతో వారిని చావగొడుతున్నారు. తుమ్మినా తప్పే, దగ్గినా తప్పే అన్నట్లు ఫీల్డ్ అసిస్టెంట్లు వ్యవహారం రోజు, రోజుకూ తయారవుతోంది. దీనిని పర్యవేక్షించే అధికారి తో, ఉపాధి హామీ అధికారులు కూడా విభజించు - పాలించు కాన్సెప్టుతో వెళుతున్నట్లు ఆరోపణలు గుప్పుమంటున్నాయి ఇటీవల కాలంలో ఫీల్డ్ అసిస్టెంట్ లపై వచ్చిన ఫిర్యాదులపై ఉపాధి హామీ అధికారులు అవలంభించిన తీరు, వారు తీసుకున్న చర్యలే ఇందుకు ఉదాహరణగా చెప్పవచ్చు. ఒక్కో దగ్గర ఒక్కో విధంగా అదికారులు వ్యవహరించిన తీరుపై భాదితులు మండిపడుతున్నారు. ఇటీవల కాలంలో పిర్యాదులు మీద ఫిర్యాదులు వచ్చిన కారణంగా మండల ఫీల్డ్ అసిస్టెంట్లు కకా వికులం అవుతున్నారు. మండలంలో ప్రస్తుతం ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్ లో ఇద్దరు చనిపోయినట్లు బోగట్టా ! ఇక పోతే ఫిర్యాదులతో ఇదివరలో ఇద్దరు ఫీల్డ్ అసిస్టెంట్ల పై వేటుపడినట్లు తెలియవచ్చింది. వారి ఉద్యోగం హస్ కాకయింది. మరో ఫీల్డ్ అసిస్టెంట్ ఉద్యోగం ఊగిసిలాటలో ఉంది. మరో ఇద్దరు ఫీల్డ్ అసిస్టెంట్లు పై వేటుకు అధికారులు అస్త్ర శస్త్రాలు సంధిస్తున్నారు. ఈ పరిణామాలతో మండల ఫీల్డ్ అసిస్టెంట్ వ్యవస్థ లో అలజడి మొదలయ్యింది. ఒక పక్క ఉద్యోగ భద్రత లేక, మరోపక్క అధికారులు కలిసి రాక, ఎప్పుడు, ఏ క్షణాన ఏమి జరుగుతుందోనని బిక్కు బిక్కు మంటూ ఫీల్డ్ అసిస్టెంట్లు ఉద్యోగ జీవనం కొనసాగిస్తున్నారు. చూడాలి ముందు ముందు ఎలాంటి పరిణామాలు చోటు చేసుకుంటాయో వేచి చూద్దాం.

# మాదక ద్రవ్యాలకు విద్యార్థులు, యువత దూరంగా ఉండాలి.

## -బుదరాయవలస ఎస్ ఐ లోకేష్ కుమార్ పిలుపు.

**మెరకముడిదాం మార్చి 31 మేజర్ న్యూస్ .**




మాదక ద్రవ్యాలు కు, మత్తు పదార్థాల కు విద్యార్థులు, యువత దూరంగా ఉండాలని బుదరాయవలస సబ్ ఇన్స్పెక్టర్ జె.లోకేష్ కుమార్ పిలుపు నిచ్చారు .జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశాలతో మెరకముడిదాం మండలంలో వివిధ ప్రాంతాల్లో "సంకల్పం సంకల్ప రథం" నిలిపి, మాదక ద్రవ్యాల వాడకం వలన అనర్థాలను వివరిస్తూ, లఘు చిత్రాలను, వీడియోలను ప్రదర్శించి, మత్తు, మాదక ద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని ఎస్సై లోకేష్ కుమార్ పిలుపు నిచ్చారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల విద్యార్థులు భవిష్యత్తు ఏ విధంగా నాశనం అవుతుంది, సరదాగా ప్రారంభించిన అలవాట్లు విద్యార్థుల భవిష్యత్తుపై ఏవిధంగా ఏ విదంగా చెడు ప్రభావాన్ని చూపిస్థాయి అన్న విషయాలను విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో వివరించారు. మాదక ద్రవ్యాల అలవాటుకు స్నేహితుల ప్రోద్బలం, ఒత్తిడి, ఉత్సుకత వంటి కారణాలతో యువత మాదక ద్రవ్యాలకు అలవాటు పడుతున్నారన్నారు. మత్తు, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల విచక్షణ కోల్పోయి చెడు వ్యసనాలకు బానిసలుగా మారుతున్నారన్నారని ఎస్సై లోకేష్ కుమార్ అన్నారు. మాదక ద్రవ్యాలకు అలవాటు పడిన వారు వాటిని కొనుగోలు చేసేందుకు దొంగతనాలుకు పాల్పడి, దురదృష్టవశాత్తు చట్టం ముందు దోషులుగా మారుతున్నారన్నారు. విద్యార్థులు, యువత విద్య పైనే దృష్టి పెట్టాలని చక్కని లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని ఉన్నత స్థాయికి చేరుకునేందుకు తమ సమయాన్ని వినియోగించుకోవాలని సూచించారు. సోషల్ మీడియా, సెల్ ఫోన్ లకు అలవాటు పడి విలువైన సమయాన్ని పాడు చేసుకోవద్దని, ఇంటర్నెట్ ను మంచి విషయాలు తెలుసుకునేందుకు మాత్రమే వినియోగించుకోవాలని యువతకు, విద్యార్థులకు ఎస్సై లోకేశ్ కుమార్ పిలుపునిచ్చారు.

# అక్రమ కనెక్షన్లు అన్నీ తొలగించాలి

## -బాధిత రైతులు డిమాండ్. ఎ.ఈ కి ఫిర్యాదు.

**మెరకముడిదాం మార్చి 31మేజర్ న్యూస్**



మండలంలో ఉన్నటువంటి అక్రమ పంపుసెట్ల విద్యుత్ కనెక్షన్లన్నీ తొలగించాలని బాధిత రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఇటీవల ఒక గ్రామంలో విజిలెన్స్ అధికారులు దాడి చేయగా, అక్రమ విద్యుత్ కనెక్షన్ దారులు పట్టు పడ్డారు. అక్రమ విద్యుత్తు వాడుతున్నట్లు విజిలెన్స్ అధికారులు కొంత మందిపై కేసు నమోదు చేశారు. అయితే ఆ గ్రామంలో అక్రమ విద్యుత్ కనెక్షన్లు వాడుతున్న వారు 20 మంది వరకు ఉంటే 8 మందికే నోటీసులు ఇవ్వడం ఏమిటని బాధిత రైతులు ఏపీఈపీడీసీఎల్ ఏ.ఈ ని ప్రశ్నిస్తున్నారు. అక్రమ కనెక్షన్లు వాడుతున్న రైతు లందరికీ నోటీస్ ఇవ్వాలని వారు డిమాండ్ చేస్తున్నారు. అలాగే మండలంలో వందల సంఖ్యలో అక్రమ విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయని, వాటిని క్రమ బద్దీకరణ చేసి విద్యుత్ చోరీని అరికట్టాలని పలువురు రైతులు ఏ ఈ దివాకర్ కు ఫిర్యాదు చేశారు.ఎపిఈపిడిసియల్ ఏ.ఈ దివాకర్ వివరణ:అక్రమ విద్యుత్ కనెక్షన్ పై మెరకముడిదాం ఏపీఈపీడీసీఎల్ ఏ ఈ దివాకర్ ను వివరణ కోరగా, ఎవరైనా రైతులు అక్రమంగా విద్యుత్ కనెక్షన్లు వాడి నట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. విజిలెన్స్ దాడిలో పట్టుబడిన అక్రమ కనెక్షన్ దారులు అందరికీ నోటీసులు ఇస్తామన్నారు. అలాగే అగ్రికల్చర్ ఫీడరులో రైతులకు కరెంటు ఇవ్వడానికి కొత్త స్కీమును పెడుతున్న కారణంగా రెగ్యులైజేషన్ చేయడానికి కొంత సమయం పడుతుందన్నారు. ఎవరైనా రైతులు ముందుకు వచ్చి సొంత ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేయమంటే వారి కనెక్షన్ రెగ్యులైజేషన్ చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు

# గ్రామస్థాయిలో మానవహక్కులపై అవగాహన

## -మానవహక్కుల సంఘం నేషనల్ చైర్మన్ రాజాన ప్రసాదరావు



**రామభద్రపురం మేజర్ న్యూస్**

గ్రామస్థాయిలో మానవహక్కులపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమం చేపట్టనున్నట్టు మానవహక్కుల సంఘం నేషనల్ చర్మన్ రాజాన ప్రసాదరావు తెలిపారు. మండల పరిధిలోని ఆరికతోట గ్రామంలో సోమవారం ఆయన విలేఖర్లతో మాట్లాడారు. ఈ నెల 10వ తేదీ నుంచి ఈ కార్యక్రమం అమలు చేయనున్నామని తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వ పథకాలపై అవగాహనా పథకాలు అందని వారిని గుర్తించి వారి సమస్యలను అధికారులు, ఎమ్మెల్యేల దృష్టికి తీసుక వెళ్లడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. అలాగే మానవహక్కులకు భంగం కలిగితే వెంటనే ఫిర్యాదులు స్వీకరించి వారికి న్యాయం జరిగేంత వరకు తమ సభ్యులు పోరాడతారని అన్నారు. పార్టీలకు, కులమతాలకు అతీతంగా పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపట్టడానికి మానవహక్కుల సంఘం నిరంతరం కృషి చేస్తుందన్నారు. ప్రజలకు ఎట ఎవంటి సమస్యలు వచ్చినా తమ సంఘం దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మానవహక్కుల సంఘం జిల్లా ప్రెసిడెంట్ ఎస్. అచ్చిరెడ్డి, ఏపీ స్టేట్ ఇన్వెస్టషన్ ఆఫీసర్ రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి పైడినాయుడు, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ రమేష్, జిల్లా ఇన్వెస్టేషన్ ఆఫీసర్ కిషోర్, మండల మానవహక్కుల సంఘం అధ్యక్ష డు కనకల ధర్మారావు పాల్గొన్నారు.

## కరుణ, దాతృత్వానికి ప్రతీక రంజాన్



**చీపురుపల్లి మార్చి 31 మేజర్ న్యూస్:**

రంజాన్ కరుణ, దాతృత్వానికి ప్రతీక అని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్ నాయుడు అన్నారు. రంజాన్ సందర్భంగా రామ్ మల్లిక్ నాయుడు కూటమి నాయకులతో కలిసి స్థానిక జామియా మసీదులో సోమవారం జరిగిన రంజాన్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. రామ్ మల్లిక్ నాయుడు మాట్లాడుతూ రంజాన్ పండుగ మత సామరస్యానికి, సర్వమానవ సమానత్వానికి, కరుణకు, దాతృత్వానికి ప్రతీక అని చెప్పారు. అల్లాహ్ దీవెనలతో ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని ఆకాంక్షించారు. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం విశిష్టత అని పేర్కొన్నారు.క్రమశిక్షణతో ఉండడం, ఐకమత్యంతో మెలగడం ఈ పండుగ మానవాళికి ఇచ్చే సందేశమని తెలిపారు.మనిషిలోని చెడు భావనల్ని, అధర్మాన్ని, ద్వేషాన్ని రూపుమాపే రంజాన్ అని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు రౌతు కాము నాయుడు, గవిడి నాగరాజు, మసీదు పెద్దలు పాల్గొన్నారు.

## నేడు అర్ధరాత్రి తో ఇంటి పన్ను చెల్లింపు కు ఆఖరు:



**బొబ్బిలి,మార్చి 31: మేజర్ న్యూస్:**

నేటితో ఆర్థిక సంవత్సరం ముగుస్తుండడంతో ఇంకను ఇంటి పన్నులు మరియు ఖాళీ స్థలాల పన్నులు చెల్లించాల్సిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ శ్రీమతి ఎల్. రామలక్ష్మి కోరారు.నేడు ఆఖరి రోజు కావడంతో పురపాలక సంఘ కార్యాలయ సిబ్బంది మరియు సచివాలయ సిబ్బంది ఉదయం 6 గంటల నుండి ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తూ పన్నులు వసూలు చేస్తున్నారు. ఇంకనూ చెల్లించవలసిన వారు పురపాలక సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్ నేటి అర్ధరాత్రి 12.00 గంటల వరకు అందుబాటులో ఉంటుంది కనుక, నేటి అర్ధరాత్రి తో ప్రభుత్వం వారు కల్పించిన 50% వడ్డీ మాఫీ అవకాశాన్ని వినియోగించుకుని వెంటనే పన్నులు చెల్లించాలని కోరారు.


# లేగ దూడల ప్రార్దర్శన పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే కోళ్ల

**లక్కవరపుకోట మార్చి 31, మేజర్ న్యూస్**



లక్కవరపుకోట మండలం లోని మార్లాపల్లి గ్రామంలో రాష్ట్రీయ గోకుల్ మిషన్ క్రింద జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సోమవారం ఆడపెయ్యల ప్రదర్శన పోటీలను నిర్వహించగా ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి పోటీలను ప్రారంబించారు ఇందులో 78 మంది పాడి రైతులకు చెందిన 90 పెయ్యలు ప్రదర్శనలో పాల్గొన్నాయి..ఇందులో ఆరోగ్యంగా మరియు సరైన సంరక్షణ ఉన్న పెయ్యలకు మొదటి, రెండు మరియు మూడవ బహుమతులు ఎమ్మెల్యే చేతులమీదగా అందించడమైనది అలాగే ప్రదర్శనలో పాల్గొన్న అందరు రైతులకు ప్రోత్సహకాలు అందించడమైనది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేటి దూడలే రేపటి మన పాడి సంపద అన్నారు గత ప్రభుత్వం పాడి పశువుల సంరక్షణను విస్మరించిందని కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే దృఢసంకల్పంతో గౌరవ.ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు మరియు మంత్రివర్యులు శ్రీ అచ్చెం నాయుడు పాడి పశువుల సంరక్షణ మరియు అభివృద్ధి కొరకు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని... రైతులందరు రూ.360/- తో పాడి పశువుల పేరిట ఇన్సూరెన్స్ చేపించుకుంటే పశువుల మర మరణానంతరం ఇన్సూరెన్స్ క్లైమ్ చేసుకోవచ్చునని తెలిపారు. అలాగే పాడి పశువుల్లో పోటీతత్వాన్ని అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు..ఎన్నో కార్యక్రమాలకి హాజరయ్యానని ఎక్కడా రాని సంతృప్తి ఈ కార్యక్రమానికి హాజరవ్వడం పట్ల వచ్చిందని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో గౌరవనీయులైన శృంగవరపుకోట నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీమతి కోళ్ల లలిత కుమారి మాజీ జడ్పీటీసీ కరెడ్ల ఈశ్వరరావు , మార్లాపల్లి గ్రామ సర్పంచ్ గోగాడ సత్యం,జిల్లా పశుసంవర్ధక అధికారి డాక్టర్ వై.వి.రమణ గారు, కొత్తవలస ప్రాంతీయ పశువైద్య శాల సహాయ సంచాలకులు డా.గంగాధరరావు ,జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ పశు వైద్యులు డా.జగదీష్, భీమాళి మరియు లక్కవరపుకోట పశువైద్యులు డా.సత్యనారాయణ మరియు డా.గాయత్రి పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బేబినాయన ను మర్యాద పూర్వకంగా కలిసిన నూతన ఏఎంసీ ఛైర్మన్ వెంకట నాయుడు



**బొబ్బిలి, మార్చి 31: మేజర్ న్యూస్బీ**

రాష్ట్ర ప్రభుత్వం గత వారం ఏఎంసీ ఛైర్మన్లను నామినేట్ చేస్తూ ఉత్తర్వులు జారీచేసింది. బొబ్బిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ గా తెర్లాం మండలం టీడీపీ అధ్యక్షులు నర్సుపల్లి వెంకటనాయుడు ని నియమించారు.ఈ మేరకు సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఆర్.వి.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన)ని ఏఎంసీ ఛైర్మన్ శ్రీ నర్సుపల్లి వెంకటనాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నర్సుపల్లి వెంకటనాయుడు ని ఎమ్మెల్యే శ్రీ బేబీనాయన దుశ్శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల కు బానిస కావద్దు:

**పట్టణ సిఐ సతీష్ కుమార్**

**బొబ్బిలిరూరల్, మార్చి 31: మేజర్ న్యూస్:**

గ్రామంలో ప్రజలు మత్తు పదార్థాల కు దూరంగా ఉండాలని బొబ్బిలి పట్టణ సిఐ కె సతీష్ కుమార్ పిలుపునిచ్చారు.ఈ మేరకు మండలం లోని గొర్లె సీతారాంపురం గ్రామంలో సోమవారం రాత్రి 9 గంటల కు పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొబ్బిలి పోలీస్ స్టేషన్, విజయనగరం జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ శ్రీ వకుల్ జిందాల్ ఆదేశాలు మేరకు, బొబ్బిలి సీఐ సతీష్ కుమార్ గొర్లె సీతారాంపురం గ్రామంలో పల్లేనిద్ర కార్యక్రమంలో భాగంగా గ్రామంలో అన్నివీధులు తిరిగి, గ్రామస్తులతో మీటింగ్ నిర్వహించారు.సైబర్ క్రైమ్, రోడ్ సేఫ్టీ, దొంగతనాలు, సీసీ టీవీ కెమెరాలు ఏర్పాటు చేయుటం,మాదకద్రవ్యాలు మొదలైన వాటిగుర్చి వివరించటం జరిగింది.

## ఘనంగా రంజాన్ వేడుకలు..

**ఈద్గా, మజీద్ లో ప్రత్యేక ప్రార్థనలు..**



విజయనగరం టౌన్ , మార్చ్ 31, మేజర్ న్యూస్ : యావత్ ప్రపంచ ఇస్లాం మత ముస్లిం సోదరులు అత్యంత పవిత్రంగా జరుపుకునే రంజాన్ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. మార్చ్ రెండో తేదీన మొదలైన రంజాన్ మాసం తొలి రోజు నుంచి ముప్పై రోజుల పాటు ముస్లీం సోదరులు కఠోరమైన ఉపవాస దీక్షలను ఆచరించారు. సూర్యోదయం మొదలు సూర్యాస్తమయం వరకు ఆహారం భుజించకుండా, మంచినీళ్ళు కూడా త్రాగకుండా, రోజుకి ఐదు మార్లు నమాజు చేస్తూ కఠోరమైన నియమాలతో రంజాన్ ఉపవాస దీక్షలను పూర్తి చేసుకున్న ముస్లీం సోదరులు శనివారం పవిత్ర రంజాన్ పండుగను అత్యంత ఘనంగా జరుపుకొన్నారు. ఉదయం ఏడు గంటల నుంచి ఈద్గాలు, మజీద్ ల్లో ఈదుల్ ఫితుర్ నమాజు చేసి ప్రార్థనలు చేశారు. విజయనగరం బాబామెట్ట ఖాదర్ బాబా దర్గా వద్ద గల మజీద్ లో ముస్లీం సోదరులు నమాజు చేశారు. రంజాన్ మాసం ప్రారంభ రోజు నుంచి సూఫీ సెహన్షా హుజూర్ హజరత్ సయ్యద్ ఖాదర్ వలీ దర్గా దర్బార్ షరీఫ్ ముతవల్లి డాక్టర్ ఎం డీ ఖలీలుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ సాబిరి(ఖలీల్ బాబు) నేతృత్వంలో దర్బార్ లో ప్రతీ ఏటా నిర్వహించినట్టుగానే ఉపవాస దీక్షా పరులకు పౌష్టిక విలువలతో కూడిన ఆహారాన్ని అందించారు. సోమవారం రాత్రి కూడా దర్బార్ లో రంజాన్ పండగను పురస్కరించుకుని భారీ అన్న సమారధనను నిర్వహించారు. ఈ సందర్భంగా ఖలీల్ బాబు మాట్లాడుతూ ప్రేమ, మానవత్వం, సోదర భావానికి రంజాన్ ఒక ప్రతీక అని సందేశమిచ్చారు. అంతకుమునుపు రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ రావు, ఎమ్మెల్యే అధితి గజపతి రాజును కలిసి ఖలీల్ బాబు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. దర్బార్ లో జరిగిన రంజాన్ వేడుకల్లో అధిక సంఖ్యలో భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

సూర్య

మంగళవారం 01 ఏప్రిల్ 2025

# మాదక ద్రవ్యాలకు బానిస కావద్దు:

## -గ్రామంలో శాంతి భద్రతల పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి:పట్టణ సిఐ సతీష్ కుమార్



**బొబ్బిలిరూరల్, మార్చి 31: మేజర్ న్యూస్:**

గ్రామంలో ప్రజలు మత్తు పదార్థాల  కు దూరంగా ఉండాలని బొబ్బిలి పట్టణ సిఐ కె సతీష్ కుమార్ పిలుపునిచ్చారు.ఈ మేరకు మండలం లోని గొర్లె సీతారాంపురం గ్రామంలో సోమవారం రాత్రి 9 గంటల కు పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొబ్బిలి పోలీస్ స్టేషన్,  విజయనగరం జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ శ్రీ వకుల్ జిందాల్ ఆదేశాలు మేరకు, బొబ్బిలి సీఐ సతీష్ కుమార్ గొర్లె సీతారాంపురం గ్రామంలో పల్లేనిద్ర కార్యక్రమంలో భాగంగా గ్రామంలో అన్నివీధులు తిరిగి, గ్రామస్తులతో మీటింగ్ నిర్వహించారు.సైబర్ క్రైమ్, రోడ్ సేఫ్టీ, దొంగతనాలు, సీసీ టీవీ కెమెరాలు ఏర్పాటు చేయుటం,మాదకద్రవ్యాలు మొదలైన వాటిగుర్చి వివరించటం జరిగింది.

# అస్తి పన్ను వసూల్లో 'గ్రేటర్' రికార్డ్

## -రూ.510 కోట్లు వసూలు -గతంలో వసూలైంది రూ. 454 కోట్లు మాత్రమే..-నగర అభివృద్ధికి తోడ్పాటును అందిస్తున్న వారిందరికి కృతజ్ఞతలు:-జిల్లా కలెక్టర్, జీవీఎంసీ ఇన్చార్జ్ కమిషనర్ హరేంధిర ప్రసాద్

**విశాఖపట్నం, మార్చి 31, మేజర్ న్యూస్ :**



జీవీఎంసీలో రికార్డు స్థాయిలో ఆస్తి పన్ను వసూలైంది. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే.. సుమారు రూ.55 కోట్లు అదనంగా వసూలైంది. జీవీఎంసీ చరిత్రలో ఇంత అత్యధికంగా గతంలో ఎప్పుడూ వసూలు కాలేదు. ఆస్తి పన్ను రూపంలో ఇంత భారీ స్థాయిలో వసూలు కావడం ఇదే ప్రథమం. 2023-24 ఆర్థిక సంవతరంలో అస్తిపన్ను రూపేణ రూ.454 కోట్ల రూపాయలు వసూలు చేయగా, 2024-25 ఆర్థిక సంవత్సరమునకు ప్రభుత్వం వారు నిర్దేశించిన ఆస్తిపన్నువసూళ్ళ లక్ష్యమును దాటి సుమారు రూ. 510 కోట్ల రూపాయలు వసూలుచేయుట జరిగిందని జిల్లా కలెక్టర్ మరియు ఇన్చార్జి కమిషనర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్ సోమవారం పత్రిక పర్యటన ద్వారా తెలియజేశారు.  ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆస్తిపన్ను వసూళ్ళను పర్యవేక్షిస్తూ, జోనల్ కమిషనర్లకు, రెవిన్యూ అధికారులకు మరియు రెవిన్యూ సిబ్బందికి ఎప్పటికప్పుడు దిశా నిర్దేశములు చేయుచూ, తగిన లక్ష్యములను నిర్ణయించుటవలన, కమిషనర్ వారి సూచనలను, మార్గదర్శకాలకు అనుగుణంగా అదనపు కమిషనర్ (రెవిన్యూ), డిప్యూటీ కమిషనర్ (రెవిన్యూ) నిత్యమూ రెవిన్యూ సిబ్బందితో పలుమార్లు సమీక్షలు నిర్వహించి తగిన సూచనలు చేయుటవలన మరియు క్షేత్ర స్థాయిలో రెవిన్యూ సిబ్బంది అందరిని పర్యవేక్షిస్తూ, జోనల్ స్థాయిలో సమీక్షలు నిర్వహిస్తూ డిప్యూటీ కమీషనర్ (రెవిన్యూ) వారు తగిన నిర్దిష్టమైన సూచనలు చేయుటవలన, రాష్ట్రంలోనే అతిపెద్ద కార్పొరేషన్ అయిన మహా విశాఖపట్నం నగరపాలక సంస్థలో గత సంవత్సరములలో మునుపు ఎన్నడూ లేనంతగా 510 కోట్లు ఆస్తిపన్ను వసూళ్ళు ఈ ఆర్థిక సంవత్సరంలో సాధించడం జరిగిందన్నారు.న కాలంలో ఆస్తిపన్ను చెల్లించి నగరపాలక సంస్థకు తమ చేయూత నిచ్చి, నగర అభివృద్ధికి తోడ్పాటును అందిస్తున్న, విశాఖ నగర ప్రజలకు మరియు ఆస్తిపన్ను చెల్లింపు దారులందరకు మరియు సహాయ సహకారాలు అందించిన గౌరవ ప్రజా ప్రతినిధులు అందరకి కమిషనర్ గారు కృతజ్ఞతలు తెలియజేసియున్నారు.  కష్టించి పనిచేసి, నిర్దేశించిన లక్ష్యములను అందుకున్న జోనల్ కమిషనర్లను, రెవిన్యూ అధికారులను, రెవెన్యూ ఇన్స్పెక్టర్లను, వార్డు అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీల అందరిని అభినందించుట జరిగింది. పన్ను చెల్లింపు దారులకు ఎప్పటికప్పుడు తగిన సమాచారం అందించుటలో జి.వి.యం.సి.కి సహాయ సహకారాలు అందించిన మీడియా ప్రతినిధులు యావన్మందికి కృతజ్ఞతలు జిల్లా కలెక్టర్ తెలియజేశారు.

## బొబ్బిలి మున్సిపల్ ఛైర్మన్ పై అవిశ్వాసానికి

# పావులు కదుపుతున్న కూటమి నాయకులు

## -మాజీ మంత్రి సుజయ్ నాయనను కలిసిన వైసీపీ కౌన్సిలర్ లు



**బొబ్బిలి, మార్చి 31: మేజర్ న్యూస్:**

బొబ్బిలి మున్సిపల్ ఛైర్మన్ పై అవిశ్వాసానికి కూటమి నాయకులు పావులు కదుపుతున్నారు.ఈ మేరకు సోమవారం రాత్రి మాజీ మంత్రి, రాష్ట్ర అటవీ శాఖ అభివృద్ధి ఛైర్మన్ సుజయ్ కృష్ణ రంగారావు ను వైసిపి కౌన్సిలర్ లు కలిసారు.ఈ సందర్భంగా వైసీపీ కౌన్సిలర్ లు మాట్లాడుతూ తమ పార్టీకి చెందిన బొబ్బిలి మున్సిపాలిటీ ప్రస్తుత ఛైర్మెన్ ఆ పదవికి ఏమాత్రం అర్హుడుకాడాని సుజయ్ కృష్ణ రంగారావు కి  తెలిపారు.ఛైర్మన్ అసమర్థతతో మున్సిపాలిటీలో అభివృద్ధి పూర్తిగా పడకేసిందని ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ఛైర్మన్ పై అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు సిద్ధంగా ఉన్నామని సుజయ్ కృష్ణ రంగారావు కి  వైసీపీ కౌన్సిలర్స్ వివరించారు. ప్రస్తుత తెలుగుదేశం ప్రభుత్వం బొబ్బిలి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరిస్తున్నా, ఛైర్మన్ అడ్డుపడటంతో అభివృద్ధి నిలిచిపోయిందని ఆరోపించారు. ఛైర్మన్ వైఖరితో మున్సిపాల్టీలో సమస్యలు నెలకొన్నాయని, ప్రజలు ఇబ్బంది పడుతున్నారని చెప్పారు.సుజయ్ కృష్ణ రంగారావులి నిర్ణయించిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని  ఛైర్మన్ గా ఎన్నుకునేందుకు తామంతా భేషరతుగా మద్దతు ఇస్తామని వైసీపీ కౌన్సిలర్స్ వైఎస్సార్ సీపీ కౌన్సిలర్ లు తెలిపారు.